# ఒకే గూటి పక్షులు

పాత్రలు :

మాధవరావు
గోపాలం
ప్రజాపతి
కామేశం

నాటిక :

—పాలపర్తి వేణుగోపాల్

[అదొక ఆసుపత్రి. ఒక ప్లైయివుడ్ కర్టెన్‌తో రంగస్థలము రెండుభాగాలుగా చేయ బడింది. పెద్ద భాగములో డాక్టరుగారి బల్ల, కుర్చీ, కుర్చీ వెనుక ద్వారం. దానికి లక్ష్మీదేవి బొమ్మ ఉన్న ఖద్దరు తెర. బల్లకు ఒకవైపు ఇంకో కుర్చీ. చిన్న భాగంలో మరొక బల్ల, దానిమీద కాసిని మందు సీసాలు, ప్రక్కన రెండు కుర్చీలు, తెర తొలిగే సరికి——]

మాధవ : [ఊడుస్తూ] ఛీ;ఛీ; దరిద్ర బ్రతుకు, నేను చేస్తున్నపని చూస్తే ఎవ్వడూ నన్ను ఈ ఆస్పత్రిలో కంపౌండరనుకోడు, ఈ బోడిపని చేస్తూ ఎవరికంటా పడకుండా ఉండటం కోసం అందరికన్నా ముందు తగల డటం; ఆస్పత్రి తలుపులు తీసేది నేనేనోయ్ అంటూ పెళ్ళాంతో ఘనంగా చెప్పుకోవటం; ఇంతకూ తలుపుతీసి చేసే మొదటి పనేమిటి? ఇదుగో-ఇది! సిగ్గు ఎగ్గా విడిచెయ్యలేకగానీ. దీనికన్నా ముష్టెత్తుకోవటం నయం. [చీపురు లోపలికి గిరాటు వేశాడు. అది తెరకు తగి లింది. దణ్ణంపెట్టి చెంపలేసుకుని) ఎంత అప రాధం! తెల్లారగట్టే ఎంత అపచారం! సాక్షా త్తూ శ్రీ మహాలక్ష్మి బొమ్మను చీపురుతో కొట్టటమే! పరమాన్నంలో తిరగమాత పెట్టి నంత పని చేశావు గదరా, మాధవరావ్! [చీ పురు లోపలపెట్టి గుడ్డతెచ్చి కుర్చీలూబల్లలూ తుడుస్తూ ఒక్కో కుర్చీ దగ్గిరా) గుడ్ మా ర్నింగ్ సార్! ఇంత చాకిరీ చేయించుకుని నువ్వునాకు ఇచ్చేది ముష్టి వందరూపాయలా? అందులోనూ చేతికిచ్చేది సగమూ. నీ అరువు కొట్లో తెచ్చుకునే సామాన్ల కింద జమయ్యేది సగమూనా? దర్జాకు మాత్రమేం తక్కువలేదు, ఇన్ షర్టూ, గోల్డ్ ఫ్లేక్ సిగిరెట్ డబ్బా!.... ఇంతదాకా ఈ ఆసనం అలంకరించిన వాణ్ని ఒక్కణ్ని చూసిన పాపాన పోలేదు గదా, నేను! ఇకముందు చూస్తాననే నమ్మకంకూడా లేదు... ఇదుగో, ఈమహాతల్లి అదృష్టవంతు రాలు. నీటుగా ముస్తాబై వచ్చి ఎంతసేపూ ఈ కుర్చీలో కూర్చుని స్వెట్టర్లూ, బుట్టలూ అల్లుకోవటం తప్పిస్తే, సర్వగా ఈమె చేసే పని శూన్యం. ఐనా, హాయిగా తిని కూర్చోక ఉన్న వాళ్ళకు ఉద్యోగా లెందుకో?.... ఈ కుర్చీని ఇక్కడ చూస్తే నాకు ఒళ్ళు మండు తొస్తుంది. (ఆ కుర్చీని విసురుగా తీసుకెళ్ళి డాక్టరు బల్లకు రెండో వైపువేసి] బి. ఏ. పాసైనట్ట బి. ఏ ఆ మాత్రం చదువు చది వినవాళ్ళు (జుట్టు చూపిస్తూ) ఇంతమంది. తను లక్షాధికారి ఐతే నాకేం గొప్ప? టక్కు టిక్కుమంటూ రావటం; సాంబారు కలుపు కున్నంత తేలికగా ఈ కుర్చీ తీసుకెళ్ళి అక్క డేసుకుని ఆ అమ్మాయితో ఈ ఒకటే కబు ర్లాడటం, ఈ గోపాలం ఎక్కడ దాపురిం చాడో గానీ, ఈ ఆస్పత్రికి మహా చక్కగా దొరికాడు. అవలిది ఆస్పత్రో, కలవాళ్ళు కబు ర్లాడుకునే క్లబ్బో నా కర్థంకాదు. (కాస్సేపు రుసరుసలాడి ఒక బీడి తీసుకుని వెలిగించు కున్నాడు. రెండు మూడు దమ్ములు లాగే సరికి బయట గేటు చప్పుడు వినిపించింది. దబదబా బీడి ఆర్పి జేబులో వేసుకుని సిగి రెట్టు పెట్టె అగ్గిపెట్టె చేతులోకి తీసుకుని పట్టుకున్నాడు)

గోపాలం : (ప్రవేశిస్తూ) హల్లో! మాధవ రావుగారు గుద్దునే మెచ్చిన వైనం. కారణాల అన్వేషణ. ఇంటర్వ్యూ ప్రత్యేక విలేఖరి గోపాలం. బ్యానర్ ఎలా వుందంటారు?

మాధవ : [అయోమయంగా చూస్తాడు].

గోపాలం ; అర్థం కాలేదుటండీ? ఒక్క సిగిరెట్టంటించుకుని చెబుతాను. (తన జేబులో వెతుక్కున్నాడు. లేదు.) విత్ యువర్ పర్మి షన్ (మాధవరావు చేతులోంచి తీసుకుని సిగి రెట్టు వెలిగించుకుని పెట్టె పారేసి) అబ్బ! చాలా హాయిగా ఉందండీ' థ్యాంక్స్.

మాధవ ; [నీరసంగా] థ్యాంక్స్

గోపాలం ; రెండు నెల్లుగా నన్ను చూస్తూ నాతో మాట్లాడుతున్నారు గదా; నా పోష అంటేమళ్ళీ అర్థంకాలా? భాష అండీ-నా భాష అర్థం చేసుకోలేకపోతే ఎట్లా? పేపర్ చదివి చదివి నాకు అచ్చు తప్పులు అలవాటై పోయాయికదా? పొద్దుటే పాచి పేపర్ చద వకపోతే....

మాధవ ; పాచి పేపరేమిటయ్యా?

గోపాలం ; అదే లేండి — ఇంకో అచ్చు తప్పు. పొద్దుటే లేచి పేపర్ చదవకపోతే నాకు పిచ్చెక్కినట్లుంటుంది.

మాధవ : అందువల్ల చదివి మాకు ఎక్కి స్తున్నావు.

గోపాలం ; బహు చమత్కారవు డైలాగు విసిరారే! అం; ఇంతకీ .. మాధవరావుగారు గుద్దునేమెచ్చిన వైనంఅంటే, పొద్దునేవచ్చిన వైనం అని కవిభావం. ఔను — ఏమిటింత పొద్దునేతోంచేశారు-అబ్బ-వేంచేశారు?

మాధవ ; రోజూ మాత్రం!

గోపాలం ; రోజూఇంత పెందలాడే వస్తా రేమిటి?

మాధవ ; మరి నా ఉద్యోగ బాధ్యతలు.. (చెప్పకూడని దేదో చెప్పేస్తున్నట్లు గుర్తొచ్చింది.)

గోపాలం ; అదేంటండోయ్? అసలు డాక్టరుగా దున్నప్పుడే మీకు పని పూజ్యంగదా? ఆయన రాకుండానే వచ్చి మీరేం చేస్తారు?

మాధవ : అమ్మ! నోరు జారేను

గోపాలం ; ఏమిటండీ?


మాధవ ; బాబ్బాబు! అది మాత్రమడక్కు. బ్రహ్మరుద్రాదులకు తెలియకూడనిరహస్యం. అది తెలిస్తే....

గోపాలం ; ఎవరికి ? బ్రహ్మరుద్రాదులకా ?

మాధవ ; కాదయ్యా. ఎవరికైనా తెలిస్తే నా జీవితానికే ముప్పు.

గోపాలం ; ఐతే, పాత్రికేయుడుగా నాకు ఈ విషయం బహు ముఖ్యం. డాక్టర్ ప్రజాగతిగారి– అదే– ప్రజాపతిగారి మద్యశాల– ఊఁ–వైద్యశాల రహస్యాలు వెలికి తీత! డిటెక్టివ్ డాష్‌గారి ఎఫెక్టివ్ వాత–ప్ఫచేత!– ఆఁ! చెప్పండి చెప్పండి



మామూలు పౌడర్లతో శుభ్ర పరిస్తే పౌడర్ యొక్క మరకలు మిగిలిపోవచ్చు



తళతళతప్ప విమ్ ఏదీ మిగల్చదు

దీనిలో శుభ్రపరిచే శక్తి 50% అదనంగా ఉంది.

ఏ ఇతర శుభ్రపరిచే పౌడర్లకన్నా విమ్‌లో డిటర్జంట్ ఎక్కువగా ఉంది. అందుకే శుభ్రపరిచే దీని అదనపు శక్తి, తక్షణమే జిడ్డునూ, మరకలనూ పూర్తిగా తొలగిస్తుంది. పౌడర్ యొక్క మరకలు ఏమాత్రం మిగిలిపోవు. అంతేగాకుండా, ఇది మెత్తని పౌడర్ కావడం వలన చక్కగా, గీతలు పడకుండా శుభ్రపరుస్తుంది, దేనినైనా సరే తళతళ మెరిసేలా శుభ్రపరుస్తుంది విమ్!




ఈ ప్యాక్ కొన్నప్పుడు మీకు 25% కన్నఎక్కువ అదా

ఈ హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పాదన 600 గ్రాములు మరియు 1.5 కె.జి. ప్యాక్‌లలోనే దొరుకుతుంది. విడిగా [illegible]

మాధవ ; అంపకయ్యా బాబూ!

గోపాలం ; ఏదో ఉత్సాహం పట్టలేక ఓ బ్యాన్సర్ గుద్దించేశాను లేండి. మీకేం ఫరవా లేదు. చెప్పండి.

మాధవ : ఎక్కడన్నా బయట పెట్టావో, కొంపలంటుకు పోతై.

గోపాలం : మీమీదొట్టు.

మాధవ; నమ్మి నీచెవిన వేస్తున్నా.

గోపాలం : ఊఁ! కానియ్యండి.

మాధవ : అసలు-విషయ మేమిటంటే .. పోనీ, ఈసారికి వదిలేద్దూ.

గోపాలం: వివరాల వెల్లడింపులో, కంపెం దరు వెనకడుగు; రహస్య పరిశీలనలో జాప్యం తగదని గోపాలం హితవు.

మాధవ ; అరవద్దన్నానా?

గోపాలం ; మరి. మిమ్మల్ని తొందరగా చెప్పమన్నానా?

మాధవ; సరే-తప్పుతుందా? నేను .అహఁ, ఈ ఆస్పత్రి....ఎటునుంచి మొదలు పెట్టాలో అర్థం కావటం లేదయ్యా!

గోపాలం : యిష్టమొచ్చిన వైపు నుంచి మొదలు పెట్టండి. దాన్నొక లైన్లోకి తెచ్చుకుని అర్థం చేసుకోటానికి నేనున్నానుగా?

మాధవ ; ఆస్పత్రికి వచ్చింది మొదలు ఆ కుర్చీకి హల్వా ముక్కలాగా అతుక్కుపో యుంటాడే....

గోపాలం : ప్రజాపతిగారూ!

మాధవ ; ఆఁ!ఆయన ఉత్తడాక్టరనిగదూ, నువ్వనుకుంటున్నావు?

గోపాలం ; ఔనూ.

మాధవ ; ఆయన అసలు వృత్తి అది గాదు,

గోపాలం ; అంటే.

మాధవ ; అంటే- ఆయనకు అంతకన్నా ప్రధానమైన వృత్తి ఇంకొకటుందన్నమాట.

గోపాలం ; ఏమిటది?

మాధవ; ఆయనకు దేశంనిండా ఎన్నెన్నో వ్యాపారాలున్నాయి. కొన్ని తనపేరుమీదుంటే, కొన్ని చుట్టాల పేర్ల మీదున్నాయి. కొన్ని పూర్తిగా సొంతమైతే, కొన్నిట్లో వాటాలున్నాయి, కొన్నిటికి లైసెన్సు లున్నాయి. వాటికి సంబంధించిన ఫ్యాక్టరీలు కాగితాలమీదే తప్ప భూమ్మీద కనిపించవు.

గోపాలం ; నిజమా?

మాధవ ; నా సొమ్మేం పోయింది? నీకు నమ్మకం లేకపోతే నేను చెప్పటం మానేస్తాను.

గోపాలం ; అహఁ!అదికాదు. నాతో ఆయ నెప్పుడూ మాట మాత్రమన్నా అనలేదే అని ;

మాధవ ; బావుంది. నా మొహంతా ఏమిటి? అవన్నీ బైటికి చెప్పుకోకూడని దొంగ వ్యాపారాలు- అన్నిటికీ తప్పుడు లెక్కలు- టాక్సు లెగగొట్టటానికి, ఆ పుస్తకాలన్నిటికీ స్థావరం ఈ ఆస్పత్రి.

గోపాలం ; అక్రమాల గుట్ట అన్యాయాల పుట్ట,

మాధవ ; అదుగో. అట్లా అరిస్తే నేనింక చెప్పనంతే

గోపాలం ; లేదులేదు చెప్పండి.

మాధవ ; పాపపుసొమ్ము లెక్కలు చూడ టానికి ఒక గట్టి నమ్మకస్తు డవసరం కదా? అదీ ఇక్కడ నాస్థానం. అందువల్ల, అవసర మైతేఅర్థరాత్రనకా అపరాత్రానకా నేనిక్కడికి రావల్సిందే.

గోపాలం; దగా! మోసం! పిచ్చి పచ్చి మోసం!

మాధవ; ఇదుగో. మళ్ళీ పాతపాట మొదలు పెట్టావు? ఈ విషయం ఎక్కడా పొక్క నియ్యనని నామీదొట్టు పెట్టుకున్నావు. పిల్లల గల వాణ్ని. నా సంసారపు యోగక్షేమాలకు నీదే బాధ్యత.

గోపాలం ; ఈ మందుల సీసాల వెనక- అబ్బే – సీసాల వెనక ఇంతగాధ ఉందన్న మాట!

మాధవ ; ఇట్లాంటిదేమీ లేకపోతే, మాకింతంత జీతాలు ఎక్కణ్నుంచి తెచ్చిస్తున్నా డంటావు! ఇక్కడ ఉన్న ప్రాక్టీసు నీకు తెలియందేముంది?

గోపాలం ; మీకెంత జీతమొస్తోందేమిటి ?

మాధవ ; ఎంతోలే! బాగానే ముట్టజెబుతాడు ఇటువంటి విషయాల్లో వివరాలు నువ్వ అడగా కూడదు; నేనుచెప్పాకూడదు.

గోపాలం ; ఐతే మాలతికూడా ఈ విషయాలు తెలుసా?

మాధవ ; అహఁ! తనకుటూ అల్లికలు తప్పు-పాపం-ఆఅమ్మాయికి ఇవేవీ తెలియవు.

గోపాలం : జీతంకూడా తక్కువేగా?

మాధవ ; కలవారింటి ఆడబడుచు, సర దాకే గానీ, జీతం కోసమా మాలతికి ఉద్యోగం? ఐనా, ఏమాట కామాటే చెప్పుకోవాలి. ఇంకొకరికి ఇవ్వటంలో వెనకాడరు ప్రజాపతి గారు. చేతికెముక లేదనుకో. అంతదాకా ఎందుకు? డబ్బుకు లోభించేవాడయితే అసలా




స్టాకిస్టులు : *సిటీ ఫార్మా డిస్ట్రిబ్యూటర్సు
భావనారాయణ వీధి, విజయవాడ-1.
* ఎంపైర్ స్టోర్సు.
117, కమరియల్ వీధి, బెంగుళూరు.

అమ్మాయికి ఉద్యోగమే ఇవ్వడు. నిజానికి ఇక్కడింతమందికి పనేముంది చెప్పు?

గోపాలం ; కానీ. మాలతి అట్లా చెప్ప లేదే.

మాధవ ; చెప్పదు. ఎట్లా చెబుతుంది? ఆ విషయం ప్రచారం కాకూడదయ్యా! రహస్య మన్నానుగా?

గోపాలం : నాకూ మాలతికీమధ్య రహస్య మేమిటండీ?

మాధవ : అంతేనా? ఆఁ! ఎంత ప్రేమిం చుకున్నా పెళ్ళయ్యేదాకా రహస్యాలు రహ స్యాలేనయ్యా! ఆ మాటకొస్తే-నువ్వుమాత్రం ఆ అమ్మాయికి చెప్పకుండా మనసులోనే దాచు కున్న విషయాలేమీ లేవా?

గోపాలం ; మనసులో అంటే—మరి—

మాధవ ; ఆఁ ఆఁ! అంతేనయ్యా! అందులో ఆడపిల్ల! మాలతి—

(గేటు చప్పుడయింది.)

గోపాలం : అదుగో మాటలోనే మాలతి వచ్చేసింది (వాకిలివైపు వెళ్ళిచూసి) ఛఃకునకం చేసిన నవ్వది; ప్రియుని హృదయం ఆరది. ఇవాళ మాలతితో చాలా ముఖ్యమైన విషయం మాట్లాడాలని వచ్చానండి! తనకుకూడా ఇవాళ తొందరగా రమ్మని చెప్పాను. ఏమిటోమరి. ఇంకారాలేదు, కారణం కనుక్కుందామన్నా ఇక్కడి పరిచయమేతప్ప ఇల్లుకూడా తెలియ దాయె! ఎంత ఆలశ్యం చేస్తుందో ఏంటో. (మళ్ళీ గేటు చప్పుడయింది) ఛ! కుక్కల బెడద ఒకటి-ఎక్కువైపోయింది. వీటిమీద వెంటనే ఒక వ్యాసంవ్రాసి పారెయ్యాలి.

ప్రజా : (వస్తూనే) సాంబయ్యా! సాంబయ్యా!

మాధవ : సార్.

ప్రజా : ఇంపేషంట్ వాడు....

గోపాలం ; గుడ్ మార్నింగ్ డాక్టర్ గారూ!

ప్రజా : ఓయ్! నువ్వటోయ్ గోపాలం! ఎవళ్ళో కొత్తవాళ్ళనుకుని హడావుడి పడిపో యాను (కూర్చుంటూ) రా. రా. కూర్చో.... ఈ కుర్చీ యిక్కడేవుంది. మాలతి రాలేదే మిటింకా ?.... నేనూ చిన్నప్పుడిదేవిధంగా ఐ లవ్డ్ ఎ గరల్ ఆఁ!

గోపాలం : ఔరా! ప్రజాపతిగారి యౌవన పునశ్చరణ; మజావన వివరాల సేకరణ! ఈ ఉదంతం ఎప్పుడూ వెల్లడిచేశారు కాదేమండీ? మాపటివేళకు ఛ! ఛ! మాబోటివాళ్ళకు గురు స్థానంలో నిలవవలసిన వారన్నమాట!

మాధవ : ఆవకాయలో ఊరిన చిన్నుల్లి పాయలాంటిమాట చెప్పావయ్యా! డాక్టరు గారు దేంట్లో తక్కువ తిన్నారుగనక ?

గోపాలం : ఆఁ ఆఁ చెప్పండి. అసలేం జరిగింది ?

ప్రజా : ఆ అమ్మాయిని చేసుకుంటే ఉరే సుకుంటానూ అంది మా అమ్మ. ఈ పెళ్ళి జరిగితే ఆ స్థితిలో చిల్లిగవ్వ ఇవ్వనూ అన్నాడు మా నాన్న. సగం నీరసించాను.

గోపాలం ; ఛ ఛ! పెద్దల బెదిరింపులు: ప్రేమకు తలవంపులు!

ప్రజా : ఆలోచించాను. బుర్ర బద్దల య్యేలా ఆలోచించాను. చివరికేం చేశానో తెలుసా ? ఆ అమ్మాయిని పెళ్లి చేసేసుకు న్నాను. ఐ మ్యారీడ్ హర్, ఆఁ!

మాధవ : మరి మీ అమ్మగారు.—

ప్రజా : ఏమీ చెయ్యలేదు హాయిగావుంది ఉరేసుకుంటే పొయ్యేది తన ప్రాణమే అనే విషయం తరువాత గుర్తొచ్చింటుంది ఆఁ!

గోపాలం : మరి ఆస్తో!

బంగారుబొమ్మ

సంస్థనుంచి మొదటి సప్లిమెంట్

"రాక్షసి మృగం"

విడుదలైంది.

పిల్లలకి అందుబాటులోని వెల

కేవలం 30పై. మాత్రమే.

వీర-సాహస. మంత్ర-తంత్ర సన్ని వేశాలతో. పాఠకులను ముగ్ధుల్ని చేస్తుంది ఈ సప్లిమెంట్.

కాపీలు కావలసినవారు 25% కమీషన్ మినహాయించుకొని పైకం పంపి. కాపీలు తెప్పించుకోండి.

వివరాలకు : 'బంగారు బొమ్మ'

6-B, కైలాయచెట్టి వీధి. మద్రాసు-600021.

SWASTIK

వినికిడి సమస్యా



సలహాకు మరియు మీ చెవుడు యొక్కరకాన్నిబట్టి అమర్చ బడగల సరికొత్త అర్ఫి-అటికన్ ట్రాన్సిష్టరైజ్డ్ వినికిడి సాధ నముల పరీక్షకు దయచేసి మా హియరింగ్ ఎయిడ్ కన్సల్టెంట్‌ను చూడండి. వివిధ రకాల వినికిడి సాధనములు కలవు. మీ ఆర్డరును మీరు ఆయన ద్వారా బుక్ చేసి కొన వచ్చును.

సంప్రదింపు వేళలు :- ఉ. 9 గం. నుంచి మ. 1 గం. వరకు, మ. 2 గం. నుంచి సా. 6 గం. వరకు. } హోటళ్ళ వద్ద

(డీలర్ల ఆవరణల వద్ద ఆ డీలర్ల పనివేళల ప్రకారము)
ప్రతి చోటా చివరిరోజున మ. 1 గం. వరకు మాత్రమే.

| | | |
|---|---|---|
| రాజమంద్రి | శాంతి నివాస్, మెయిన్‌రోడ్డు. | ఏప్రిల్ 7, 8 |
| కాకినాడ | ద్వారకా లంచ్ హోం, రాజారామమోహన్‌రాయ్‌రోడ్డు | ఏప్రిల్ 9, 10 |
| విశాఖపట్నం | మెస్సర్స్ రేడియో హోం, మెయిన్‌రోడ్డు. | ఏప్రిల్ 11, 12 |
| విజయనగరం | అప్పన లాడ్జి, ఎం. జి. రోడ్డు | ఏప్రిల్ 13, 14 |
| శ్రీకాకుళం | శ్రీనివాస లాడ్జి. ట్రంకురోడ్డు | ఏప్రిల్ 15.16 |

HEARING AID CENTRE

13/5, Sivagnanam Road, Pondy Bazaar,
T. Nagar, Madras-600 017. Phone: 440577
(H.O. Post Box No. 9122, Bombay-400 025)

ప్రజా : ఆఁ ! ఇక అస్తంటావ్ అదికూ– మరింత తేలిగ్గా విడిపోయింది.

గోపాలం : రెండుకన్నీటి బొట్లు; నాలుగు కమ్మని తిట్లు ! ఉన్నికొడుకు మీ రొక్కరే కావటాన. కనీసం తద్దినాలకోసమైనా– తండ్రి అభిప్రాయం సవరణ; తనయునికి ఆస్తి సంక్రమణ ! అంతేనా ?

ప్రజా : ఏం రచయితవోయ్ ? అవేం కాదు అసలు ఆస్తి అనేది తనకు ఉంటేగా, మానాన్న నాకివ్వడానికీ. ఇవ్వకపోవడానికీను. దిస్ ఇటీజ్ సాల్వ్‌డ్. ఆ !

మాధవ : ఓహో ! దద్దోజనంలాంటి జోకు విడిచావు కదండీ ?

ప్రజా : నవ్వకు, ఎక్కువగా నవ్వితే గుండె జబ్బొస్తుంది తెలుసా ? ఇట్ షుడ్ బి కంట్రోల్డ్.

గోపాలం : మొత్తంమీద మీది ఫలించిన ప్రేమన్నమాట !

ప్రజా : ముసలివాణ్ణి– నాసంగతికేంగానీ. మీ పెళ్ళి ఎప్పుడు ?

గోపాలం : ఏదండీ– మా శ్రుతి వినిపించట లేదు.

ప్రజా : అదేంటి ? యిద్దరూ కలిసి సంగీత సాధనగాని ఏమైనా మొదలెట్టారేమిటి ?

గోపాలం : అబ్బే అలాంటిదేం లేదు లెండి ! అలవాటైన అచ్చుతప్పు. మాలతి కనిపించట లేదు– అని నా భావం.

మాధవ : ఏమిటో ఇవాళ ఆలస్యంచేసింది గానీ, రోజూ ఈపాటికల్లా వచ్చేసేదే.

ప్రజా : జానాను. బాధ్యత తెలిసినపిల్ల. ఒకళ్ళచేత చెప్పించుకోకుండా తన పని తాను చకచకా చేసుకుపోతుంది. ఆ విషయంలో నువ్వదృష్టవంతుడివోయ్ ! ఇంతకీ– మీ అమ్మ గారి అంగీకారం తీసుకున్నావా ?

గోపాలం : ఆమె అభ్యంతరం ఏముం లేదు లెండి

మాధవ : ఔనులే. స్థితిపరుడివి. తండ్రి లేనివాడివి. పైగా మైనారిటీ తీరినవాడివి.

గోపాలం : అవేంకాదు మావాళ్ళందరివీ విశాలభావాలు, అదీకాక ఉద్యోగంకూడా సంపాదించేసుకున్నా.

ప్రజా : ఏమిటీ– చెప్పావు కావు ఎక్కడ ? ఏముద్యోగం ? కొంపదీసి ఆ పేపరు ఉద్యోగం కొట్టేశావేమిటి ?

గోపాలం అవునండీ. ఇంటర్వ్యూకు వెళ్ళొచ్చానుగదా ? నిన్న సాయంత్రం పోస్టులో ఆర్డర్సు వచ్చాయి. ఈ విషయం ముందుగా మాలతికి చెబుదామని ఇందాక నుంచి మీతో చెప్పలేదు. క్షమించండి.

ప్రజా : పోనీలెద్దూ ! దానిదేముంది, ఆ ఉత్సాహం నేనర్థం చేసుకోగలను. ఐ కెన్ అండర్‌స్టాండ్ ఆ !

మాధవ : జీత మేమాత్రం వస్తుందో !

గోపాలం : ఆఁ జీతం దేముంది లెండి.

ప్రజా : సాంబయ్యా ! అతనికి జీతంతో పనేంటయ్యా ? దానిమీద ఆధారపడి బతకాలా ఏమన్నానా ?

గోపాలం : ఆసక్తిఉండి మనము నచ్చిన పనిచేస్తున్నామనే సంతృప్తే పదివేలు.

మాధవ : సింగిలు టీ త్రాగి బ్రేవ్‌మని త్రేన్చినట్లు.

ప్రజా : ఇదుగో గోపాలం ! ఐతే, నీ పేరు పేపరులో పడుతుందేమిటి ?

గోపాలం : అదేం అనుమానమండీ ! నేను పత్రిక తింటూ– అదే పత్రికలో ఉంటూ ఏదో ఫీచర్ వ్రాయకపోతానా ? నా పేరు రోజూ మీరు చూడకపోతారా ?

ప్రజా : బావుందోయ్ ! మనవాడొకడు ఇంత పైకి వచ్చాడంటే—

మాధవ : ఏదీ– కాఫీమీద నురుగులాగా.

ప్రజా : నాకు మహదానందం. ఐయామ్ ప్రౌడ్ ఆఫ్ యూ ఆఁ !


మాధవ : అప్పుడింక దేశంనిండా గోపాలాన్ని గూర్చిన కబుర్లే, అన్నంలో మట్టిబెడ్డల్లాగా.

గోపాలం : అబ్బబ్బ ! నన్నుమించిపోయింది గదండీ, మీ గొడవ ? కంపోండరు గారి ఉపమానాల ప్రవాహం; సంభాషణ కొనసాగింపు సందేహం !

ప్రజా : సాంబయ్యా !

మాధవ : నాకెందుకు వచ్చిందిలెండి.

గోపాలం; ఆ పేపరిలా పారెయ్యి. నా మానాననేను చదువుకుంటూ కూర్చుంటాను.



(గోపాలం తనచేతిలోని పేపర్ ఇచ్చాడు. గోపాలం, ప్రజాపతి సంభాషణ కొనసాగుతూ ఉండగానే మాధవరావు నడ్చు కుర్చీలో కూర్చుని కళ్ళజోడు తుడిచి పెట్టుకుని పేపర్ చూసి "ఇంగ్లీషు పేపరా" అనుకుని మళ్ళీ వాళ్ళదగ్గరికి వచ్చి వాళ్ళ మాటలు వింటుంటాడు.

ప్రజా. ఇంతకీ ఎప్పుడు బయలుదేరుతున్నావు?

గోపాలం : ఎప్పుడయినా వెళ్ళి చేరచ్చు. మనదే ఆలస్యం. మాలతితో చెప్పి ప్రోగ్రాం నాకౌట్ -అప్సే-చాక్ ఔట్ చేసుకుందామని వచ్చాను. అక్కడ కాస్త స్థిరపడగానే ఈ ఊరికి ఆగమనం; మాలతీకరగ్రహణం! నేను గర్వం - అయ్యో - సర్వం ఆలోచించే ఉంచాను.

ప్రజా : నువ్వు చేరింతరవాత ఆపేపర్‌లో అచ్చుతప్పు లెక్కువవుతాయేమోనని నాకు భయంగా వుందోయ్. అయామ్ డౌట్‌ఫుల్- అః! ఇదేవిధంగా మా బాబాయి కొడుకొకడు వాడికి బహు బద్ధకంలే - పట్టుమని పది నిమిషాలు నడవలేడు. వాడు పొరపాటున రైలుగార్డుక్రింద సెలక్టయ్యాడు. వాడెక్కిన రైలు ఎప్పుడూ లేటే. అః!

గోపాలం: ఏదో మాట్లాడడంలో ఆ విధంగా అఃవాటయిందనుకోండి. కాగితం మీద కలం పెట్టేటప్పుడు జాగ్రత్తపడనూ? బినా ఇక మీద మాట్లాడేటప్పుడు కూడా తప్పులు దొర్లకుండా అనేక జాగ్రత్తలను చేసుకుంటాను.

ప్రజా : అః!

గోపాలం : ఛఛ! మళ్ళీ వచ్చింది. అనేక చర్యలను తీసుకుంటాను

ప్రజా : బలేవాడివోయ్! మాలతి నీతో ఎట్లా వేగ్గుకొస్తుందో ఏమోగానీ...

గోపాలం : ఏం ఫరవాలేదు మీ శిష్యురాలే గదండీ?

ప్రజా : ఔనౌను... ఔనుగానీ... ఏమిటో పెళ్ళి చేసుకుని ఒక ఇంటిదవు తున్నదని ఆనందంగా వున్నా. ఉద్యోగం మానుకుని వెళ్ళిపోతుందని బాధగావుంది. ఇక్కడ ఉన్నంతకాలం బాగా కలిసిమెలిసి ఉన్నాము.

మాధవ, పులిహోరలో పసుపులాగా.

(ప్రజాపతి, గోపాలం, మాధవరావు వైపు చూస్తారు.)

మాధవ : ఇదుగోనయ్యా. నీ పేపరు ఇస్తాడు.)

గోపాలం : (తీసుకుంటూ) కంపౌండరుగారికి కోపమొచ్చినట్లుంది.

మాధవ : ఎంతమాట! చూపులకే కోపతాపాలు తెచ్చుకుంటే - రెక్కలు ముక్కలు చేసుకుని బతికేవాణ్ణి - నాకెట్లా కుదురుతుంది. (వెళ్ళి నడ్చు కుర్చీలో కూర్చుంటాడు)

గోపాలం : మరేం అనుకోకండి. ఏదో చనువుకొద్దీ సరదాగా అన్నాను... మాలతి వచ్చేలోపల అలా ఒక్కసారి వీధిలోకి వెళ్ళి వస్తాను, డాక్టరుగారూ!

ప్రజా. సరే వెళ్ళిరా. ఆ పేపరు కాస్త ఇలా ఇచ్చివెళ్ళు. చూస్తుంటాను. ఏదో కాలక్షేపం. (గోపాలం ప్రజాపతికి పేపరు ఇచ్చి వెళ్ళాడు. గేటు చప్పుడయింది. ప్రజాపతి కుర్చీలో కూర్చుని రాగసహితంగా పేపరు చదువుతున్నాడు)


ప్రజా : (ప్రయిం మినిస్టర్ ఎలోన్ కెన్ కీప్ నేషన్ యునైటెడ్. ఫైవ్ అఫిషియల్స్ సస్పెన్డెడ్ ఫర్ ఎలిజెడ్ టాంపెరింగ్ విత్ లాండ్ రికార్డ్సు. తెఫ్ట్ ఆఫ్ రైల్వే కోచ్ ఏ వస్తువుకూ భద్రతలేకుండా పోయింది. చివ్వరికి బోగులుకూడా దొంగిలించబడమే! ఇంటర్ కాస్టు మేరేజ్. ఒన్ కిల్డు 25 హర్డు. ఇన్ బస్సు మిస్‌హేప్, ప్రాణం ఎప్పుడు ఏవిధంగా పోతుందో కనుక్కోలేకుండా ఉన్నాంగదా! నైన్ లాక్సు అన్‌యర్తుడ్ ఇన్ బి.టీ రైడ్ ది అఫిషియల్స్ డిస్కవరు 100 కెజీస్ ఆఫ్ సిల్వర్ అండ్ 4 కెజీస్ ఆఫ్ గోల్డు. సాంబయ్యా! చూశావ్! కిలోలకు, కిలోలు వెండి బంగారాలు.

మాధవ: (ఆసక్తిగా లేచి) ఏమిటి! ఎక్కడ? (ఇందాక ప్రజాపతి, గోపాలం తనను ఎగతాళి చేసిన విషయం గుర్తురాగా మళ్ళీ కూర్చున్నాడు. చెరో మూల కూర్చునే సంభాషిస్తున్నారు.)


బాపు ముఖచిత్రాలతో వెలువడిన కొత్త నవలలు

ఉన్నవ విజయలక్ష్మి రచనలు

ఆఫీసరు గారమ్మాయి .. 9.00
తప్పునాదికాదు ... 7.00
పిలుపుకోసం .. 8.00
సాధన .. 8.00
నిరీక్షణ .... 7.50
అర్ధాంగి ... 5.00
సునంద ... 11.00
జీవనరాగం .... 6.00
ఆశలూ-అనుభవాలూ .. 6.00
జ్యోతికి పెళ్ళి .... 8.00
మనిషికి కావలసిందేమిటి! 8.00
లోకం తెలియని మనిషి ... 8.00



నవత-మానవత ... కొండముది రుక్మిణీదేవి .. 10
డాక్టర్ సుజాత ... వేదుల మీనాక్షీదేవి ... 8
ఆశలు వేసిన కోట ... యం.జి. సరస్వతి ... 8
ది గేమ్ ... గంటి వెంకట రమణ .. 5
నింగీ-నేలా ... పోలాప్రగడ రాజ్యలక్ష్మి .. 6
శృతి తప్పిన వీణలు .. " " .. 6
సజీవశిల్పం .... రంగధామ్ .... 6
ప్రతిమ .... నండూరి విఠల్ ... 6
అపరాజిత .... త్రై. రుక్మిణి ... 9
లంబాడోళ్ళ రాందాసు ... డా॥ కేశవపాటి గంగాధరరావు .. 6

SAVITA

25 రూపాయలపైబడి కొన్నవారికి పోస్టేజీ ఉచితం!
దేవేంద్ర పబ్లిషర్స్
ఏలూరు రోడ్
విజయవాడ-2

ప్రజా : ఇన్‌కమ్‌టాక్స్‌వాళ్ళు పట్టుకున్నారటయ్యా!

మాధవ : మా బాగా అయింది. ఊరికే సంపాదించి దాచిపెట్టుకుంటే ఏమవుతుంది మరి ?

ప్రజా : వెనకటికి సుమతీశతకకారుడు చెప్పలేదూ, భూమిశులు పాలజేరునని? పార్టీ అప్పిటలెటీడు సస్పెక్టడ్ ఫుడ్‌పాయిజినింగ్ సిక్స్టీ డై ఇన్ బ్లాస్ట్. కర్మ, అప్పి చావు కబుర్లే, ఫేక్ డాక్టర్ అరెస్టెడ్. సాంబయ్యా! విన్నావ్! ఎక్కడో దొంగ డాక్టర్‌ను పట్టుకున్నారట,

మాధవ: డాక్టర్లు దొంగతనం చేస్తే వాళ్ళను ఊరికే పట్టుకోవటమేమిటి? చింత కాయలు తొక్కినట్లు మెత్తగా చితగ్గొట్టాలి.

ప్రజా ; అబ్బబ్బ! దొంగతనం చెయ్యటం కాదయ్యా! నకిలీ డాక్టరన్నమాట.

మాధవ : అంటే?

ప్రజా: డాక్టరు చదువు చదవకుండా, సర్టిఫికెట్టు లేకుండా వైద్యం చేసేవాడు,

మాధవ. (లేచి దగ్గరికివస్తూ) ఏం, అట్లా చెయ్యకూడదా?

ప్రజా : ఏం పిచ్చిప్రశ్న! అట్లాచెయ్యటం నేరం కాదూ? ఉండుండు ది పోలీస్ అరెస్టెడ్ ది స్యూడో డాక్టర్ ఆన్ సన్‌డే అండ్ రిజిష్టర్డు ఎ కేస్.

(గేటు చప్పుడయింది. చదువుతూ చదువుతూ టక్కున ఆపేశాడు ప్రజాపతి)

ప్రజా ; అదుగో-గోపాలం అటువెళ్ళాడో లేదో-మాలతి వచ్చేసింది. .... మాలతి లోపలికి రాగానే మనం మొట్టమొదట ఏం చెయ్యాలి?

మాధవ : (కసిగా) ఈ కూర్చీ తీసికెళ్ళి అక్కడెయ్యాలి.

ప్రజా : సాంబయ్యా! నీ బుర్ర ఉంది చూశావ్! అదుత్త మట్టిబుర్రయ్యా! కాకపోతే....

(కామేశం వచ్చాడు, లోపలికి రాబోయి ఆగి వాకిట్లోనే నిల్చున్నాడు. చేతులో కొత్త పెద్దసైజు టార్పాలిన్ సంచీ వుంది.)

ప్రజా : గోపాలానికి ఉద్యోగం వచ్చింది గదా? రాగానే మాలతికి అభినందనలు చెప్పొద్దూ?

మాధవ : అప్పడం వేసినవాడే ఊరగాయ వడ్డించినట్లు ఆ విషయం ఆ అమ్మాయికి గోపాలం చెబితేనే బాగుంటుందండి,

ప్రజా : ఎవరయితేనేంలెద్దూ? పొద్దున్నే శుభవార్త చెవినేస్తే ఎంత ఆనందిస్తుందో! ఇట్లానే నాకు మొట్టమొదటిసారి ఉద్యోగం వచ్చినప్పుడు....

మాధవ : సరేలెండి, మీ అనుభవాలు నాకు తెలియవుగనకనా? అవి అట్లా వూరుతూనే ఉంటాయి,

ప్రజా : అయితే ఇంతకీ నన్ను చెప్పొద్దంటావు,

మాధవ : మిమ్మల్ని చెప్పద్దంటానికి నేనెవర్ని? మీ ఇష్టమొచ్చినట్లు చెయ్యండి,

ప్రజా : పోనీ - చెప్పనులేవయ్యా, నీ మాటే వింటాను.

మాధవ : ఏమక్కర్లేదు చెప్పేసెయ్యండి.

ప్రజా : అంత కోపమయితే ఎలాచెప్పను? కొత్తవాళ్ళొచ్చినప్పుడు నా మాట నువ్వు వినాలనీ, మనిద్దరమే ఉన్నప్పుడు నీమాట నేను వినాలనీ ఒప్పందం చేసుకున్నాంగదా ? నేను మాటతప్పేవాడిని కాదు, ఐ కీప్ మై వర్డ్. ఆఁ!

(కామేశం చిన్నగా దగ్గాడు, ఇద్దరూ అతడ్ని అప్పుడు చూశారు,)

కామేశం ; ఇది ఆస్పత్రేనాండీ?

ప్రజా : ఔనౌను,

ఇద్దరూ : రండి రండి.

మాధవ : ఇట్లా ఈ కుర్చీలో కూర్చోండి

కామేశం : థాంక్స్ ఇంతకీ....

ప్రజా : మీరు రావలసిన చోటికేవచ్చారు.

మాధవ : మట్టిగవుబుసులాగా వచ్చినవాళ్ళను మైసూరుపాకులాగా చేసి పంపిస్తారు మా డాక్టరుగారు; వారి అనుభవం....

కామేశం : ఓ! మీరేనా డాక్టరుగారు?

మాధవ : అక్షరాలా.

ఇద్దరూ : మీకేంకేం భయంలేదు.

ప్రజా : నిశ్చింతగా వుండొచ్చు. ఎక్కువగా భయపడితే గుండెజబ్బొస్తుంది తెలుసా? డోంట్ బి ఎఫ్రయిడ్. ఆఁ!

కామేశం ; (అంతా కలయజూసి, గుండె మీద చెయ్యివేసుకుని ప్రశంసగా) అబ్బా!

ప్రజా : (మాధవరావుతో) చూస్తున్నావుగా? ఇది నమ్మకంగా హార్టు ట్రబుల్ కేసే

మాధవ : (ప్రజాపతితో) ఈ దెబ్బతో మనం పైకి రావటమో, ఆయన పైకి పోవటమో ఖాయం

కామేశం : నేను ఎన్నెన్నో ఆస్పత్రులు తిరిగాను. ఎందరెందరో డాక్టర్లను చూశాను,

మాధవ ; చివరికి ఇక్కడికి వచ్చారు.




Vision 762 Tel



# సపట్


లోషన్

తామర, గజ్జి, చిడుములకు నమ్మకమైన మరియు పేరుగాంచిన మందు.


SAPAT & CO., BOMBAY 2.

ఏజంట్లు: ద ట్రేడ్ ప్రొమోటింగ్ కార్పొరేషన్, లబ్బీపేట, విజయవాడ - 520010.







## కాల్గేట్ టూత్ పౌడర్‌తో మీ చిగుళ్ళను, పళ్ళను కాపాడుకోండి. చెడుశ్వాసను కూడా అరికట్టండి




కాల్గేట్ టూత్ పౌడర్ ఎంతో మెత్తగా ఉండే తెల్లని పౌడర్. అది అతి మృదువుగా మీ చిగుళ్ళను తోముతుంది. అంతేగాకుండా దానిలో ఉండే సున్నితమైన మెరుగునిచ్చే పదార్థం మీ పళ్ళ మీది పాచిపొరలను తొలగిస్తుంది. కాల్గేట్‌లోని పుష్కలమైన నురుగు నిచ్చే చర్య పళ్ళ సందులలోనికి చొచ్చుకొనిపోయి చెడు వాసనను దంతక్షయ కారకములైన సూక్ష్మ క్రిములను తొలగిస్తుంది. అదే మరి మీ పళ్ళకు ఆధునాతనమైన రక్షణ!

మీ కుటుంబంకొరకు ఎకానమీ సైజ్ కాల్గేట్ టూత్ పౌడర్ నేడే కొనండి. ఒక డబ్బా నెలల తరబడి వస్తుంది!

పరిపూర్ణ దంతరక్షణ కోసం శాస్త్రోక్తముగా రూపొందించబడిన కాల్గేట్ టూత్ బ్రష్ వాడండి.



TP G.21 TL.


ఇద్దరూ : అదృష్టవంతులు.

ప్రజా : అదే సంతోషం.

కామేశం : నాకూ అదే సంతోషంగా వుంది. నిరాడంబరంగా వుండేవాళ్ళంటే నేను ప్రాణం ఇస్తాను.

ప్రజా : యోగ్యమైన సిద్ధాంతం. బుర్రలో తెలివుండాలిగాని, బూటకాలతో ప్రయోజన మేంటి?

మాధవ : మా డాక్టరుగారి తరహా యే అంత.

కామేశం : అందుకే చూసీ చూడగానే మీరు నా మనసు నాకట్టుకున్నారు. నాపేరు ఎ. కామేశం, నేను మెడికల్ రిప్రజెంటేటివుని.

ప్రజా : ఏంచేస్తాం లేండి?

ఇద్దరూ : ఎవరికైనా తప్పదుమరి.

మాధవ : సర్వరుకు మాత్రం అకలె య్యదూ?

కామేశం : నాకేం అర్థం కావటంలేదు.

ప్రజా, మీరలా గాభరా పడకూడదు.

మాధవ : భారమంతా మామీదవదేసి మీరు ప్రశాంతంగా ఉండండి.

కామేశం : ఏమిటండి మీరనేది?

ప్రజా : అబ్బబ్బ! కోపం తెచ్చుకుంటే గుండెనొప్పి మరీ ఎక్కువై పోతుందండి.

కామేశం : ఏంటీ నాకా గుండెనెప్పా!

ప్రజా : అయితే మీకు హార్ట్ ట్రబుల్ లేదూ?

మాధవ : అయితే మీరొచ్చింది మందు కోసం కాదూ?

కామేశం : మందులకోసమే గానీ, మీదగ్గిర్నుంచి తీసుకోటానికి కాదు, మీ కివ్వటానికి.

ప్రజా : నిజంగానా?

ఇద్దరూ : చంపేశారు.

మాధవ : మమ్మల్ని చాలా నిరుత్సాహపరిచారు!

కామేశం : క్షమించండి, మీమనసు నొప్పించడం నా ఉద్దేశంకాదు. ఆస్పత్రిని తీర్చిదిద్దిన పద్ధతికి మనసు పరవశించి పోయి ఇది ఆస్పత్రేనా అని అడిగాను. ఓహో! ఎంత చక్కగా ఏర్పాటు చేశారండీ? రెండు బల్లలు, మూడు కుర్చీలు, నాలుగు సీసాలు-ఇంత సింపుల్‌గా ఆస్పత్రిని రూపొందించిన డాక్టర్ని నేనింత దాకా చూశ్చేదు. చెప్పాను గదూ, నాకు నిరాడంబరత్వ మంటే ఇష్టమని.

ప్రజా : చక్కటి మాట చెప్పారు. ఇలాగే మా మేనల్లుడి మామగారు ఆయన పెద్ద ఇంజనీరు లెండి. ఆయన ఆఫీసుకు సైకిలు మీద వెళ్తారు. హీ ఈజ్ సో సింపుల్. ఆఁ!

కామేశం : భలేవారూ! అలాంటి వాళ్ళే నండి, దేశాని కవసరం. నా మటుకు నేను టూరుకు రావడానికి ఈ సంచీయే వాడతాను. మా కంపెనీ వాళ్ళు లబోదిబోమని ఒకటే గోల. ఈ సంచీ పుచ్చుకుని బయల్దేరితే బిజినెస్ సాగదని వాళ్ళకు భయం. అయినా "పేరులోన నేమి పెన్నిధి యున్నది" అని గిరీశం అన్నట్లు – సంచీలో ఏముందండీ : నా మొహం!

మాధవ : అరిటాకులో పెట్టినంతమాత్రాన అన్నం అన్నం కాకపోతుందా?

ప్రజా : సాంబయ్యా? నువ్వు కాస్సేపు మాట్లాడకు. ఊరికే మాట్లాడితే...

మాధవ : గుండె జబ్బొస్తుంది.

ప్రజా : గుడ్. అలా అందిస్తే అలుకు పోయేవాడు కావాలి నాకు. [కామేశంతో] మా సాంబయ్య–కావటానికి కంపౌండరే అయినా నాకు పెద్ద ఎసెట్ అనుకోండి.... ఇంతకీ మీ కంపెనీ పేరేమిటి?

కామేశం : వస్తున్నాను దానికే వస్తున్నాను. సి. ఏ. పి. క్యాప్–అని....

ప్రజా: క్యాపా? అంటే మీకంపెనీదంతా టోపీ వ్యవహారమే నేంటి?

కామేశం : అబ్బే. చక్రవర్తి ఆయుర్వేదిక్ ఫార్మసీ ఫ్యాక్టరీ, హెడ్డాఫీసూ మద్రాసు.

మాధవ : ఆయుర్వేదమా?

కామేశం : అమ్మమ్మ ! అంత తేలిగ్గా కొట్టిపారెయ్యకండి మరి ! అనేక దీర్ఘ రోగాలకు ఆయుర్వేదంలో అమోఘమైన ఔషధాలు లేవూ ? ఐనా, డాక్టరుగారికి చెప్పగలవాణ్ణా ?

ప్రజా : ఔనౌను. ఇలాగే మా పెదనాన్నగారు – ఇక సాధ్యం కాదని కింద పెట్టేసి తులసితీర్థం పోసిన కేసుల్లో – రెండు గుళికలు వేసి ఆ రోగులను పరుగు లెత్తించేవాడు. హీ మేడ్ దెమ్ యాక్చువలీ రన్. ఆఁ !

కామేశం : అనుభవమున్న వైద్యులు ఆయుర్వేదాన్ని అలోపతితో కలిపి కొడుతున్నారు గదా ?

మాధవ: రుచి మరిగినవాడు సాంబారిడ్లీలో కారప్పొడి కూడా తగిలించినట్లు

కామేశం : (ప్రజాపతికి కాగితాలు అందిస్తూ) మా కంపెనీ ఇంతదాకా ఓరల్సూ, టాబ్లెట్సూ కలిపి ఓ పన్నెండు ప్రొడక్ట్స్ దాకా మార్కెట్ చేసింది. కొత్తగా మూడు ఇంజక్షన్స్ ఇంట్రడ్యూస్ చేసింది.

ప్రజా : (కాగితాలు చూస్తూ) ఫార్ములాలు బాగానే ఉన్నాయి. మరి, ఇంతదాకా ఇక్కడేం పబ్లిసిటీ లేదే !

కామేశం : ఫ్యాక్టరీ మద్రాసులో కదండీ? ఈ ప్రొడక్ట్స్ కన్నిటికీ సౌత్‌లో బంపర్ సేల్స్ అనుకోండి. మనం – అంటే తెలుగు వాళ్ళం స్థాపించి తెలుగుదేశానికి ఎందుకు ఉపయోగించకూడదూ అని ఈ మధ్యే సదుద్దేశం కలిగింది మా ప్రొప్రైటర్స్‌కి. దాంతో మమ్మల్ని ఇలా తోలారు. ఉత్త స్టాక్స్ డంప్ చెయ్యగానే సరిపోయిందిటండీ ? మీ బోటివాళ్ళు వాడిచూసి ప్రిస్క్రైబ్ చేస్తేనే కదా, ప్రయోజనం !

మాధవ : దోసకాయ చేదో, పండో ముందు రుచిచూసి తరవాతేగా, పప్పులో వేసేది.

ప్రజా : సాంబయ్యా !

మాధవ : సార్ !

ప్రజా : నువ్వు లోపలికెళ్ళి పేషెంట్సును చూసుకో.

(మాధవరావు వెళ్ళాడు.)

కామేశం : మా మంచి కాంపౌండర్ని సంపాదించారు.

ప్రజా : ఒక్క క్షణం నోరూరుకోదు. అంతేతప్ప పాపం సాధు జంతువు. హీ వర్క్స్ లైక్ ఎ బుల్. ఆఁ !

కామేశం : ఈ ఆస్పత్రనే బండికి మీ రిద్దరూ చెరో చక్రమన్నమాట !

ప్రజా : ఇంకో చక్రంకూడా ఉంది. అంటే ఇది బండికాదు, సైకిల్ రిక్షా. ఆఁ!


కామేశం : ఇంకో చక్ర మెవరండోయ్?

ప్రజా : నర్సులెండి. మాలతి అని–తెలివిగల పిల్ల. కలవారి బిడ్డ. వీళ్ళిద్దరూ నాకు రెండు చేతులనుకోండి. వీళ్ళిద్దరి సహాయమే లేకపోతే ఈ సముద్రం ఈదడం నాతరమా ?

కామేశం : ప్రస్తుతం ఒకచెయ్యే కనిపిస్తోంది మరి

మాధవ : (వస్తూ) బెడ్‌నెంబరు 5 ఒళ్ళు అన్నం బేసిన్‌లాగా కాలిపోతోందండి.

ప్రజా : జ్వర మొచ్చినవాడి ఒళ్ళు కాలక చల్లగా ఉంటుందటయ్యా? ఇటీజ్ నాచురల్. ఆఁ !




మాధవ : జ్వరం పెరిగి, మరికొస్త పెరిగి, ఇంకొస్త పెరిగి, మరింత పెరిగితే చల్లబడు తుందుటారు గదా ?

ప్రజా : కేసు పూర్తిగా నీ చేతుల్లోకి వస్తే జరిగేదదే. సంతోషించాంలే గానీ, పళ్ళ ధర్మామీటరు పెట్టి పంపించేదరు చూడు.

(మాధవరావు ధర్మామీటరు తీసుకుని మళ్ళీ లోపలికి వెళ్లాడు.)

కామేశం : 5వ నంబరంటున్నారు లోపల ఎన్ని బెడ్స్ ఉన్నాయేమిటి ?

ప్రజా : ఏవో ఎక్కడివి ! ఎనిమిదే. ఆమాత్రం ఏర్పాటు చేయడానికే గగనమై పోయింది. ఏదీ అసలు చోటేదీ ? ఉన్నకాస్త చోటులో పధ్నాలుగు మంచాలు ఇరికించటం నాకు గిట్టదు ఐ డోంట్ లైక్ ఇట్ !



కామేశం : మరీ అంత రొక్కి-సపాటగా ఉండటానికి లేదు లెండి.

ప్రజా : మరి, కాస్త విశాలంగా ఉండద్దూ? అక్కడ ఉండేదే అసలే రోగులాయిరి, మరీ వాడు విడిచినగాలి వీడూ, వీడు విడిచినగాలి వాడూ పీల్చుకుంటుంటే రోగాలసలు తగ్గేనా? ఈ బిల్డింగుతో విసుగెత్తి పోయింది. అయామ్ ఫెడప్, ఆఁ.

కామేశం : బిల్డింగ్ మార్చేస్తే సరి.

ప్రజా : ఈ అభిప్రాయం నాకు కలిగి రెండు సంవత్సరాలయింది. ఏదీ? పెవది మరో చేదీ? పాతూళ్ళో ఉన్నాయనుకోండి. కానీ, ఆ వాతావరణం నాకు సరిపడదు. ఆ రోడ్లూ, ఆ కాలువలూ - అబ్బే!

కామేశం : ఇల్లాంటి ఊళ్ళల్లో ఇదేనండీ గొడవ.

(మాధవరావు థర్మామీటరు పట్టుకు వచ్చి నిల్చున్నాడు)

ప్రజా : మనం - ఎంత అద్దె కావాలంటే అంత - డబ్బులు పారెయ్యటానికి సిద్ధంగా ఉన్నాం. సౌకర్యాలు లేకపోయె. అంచేత, నేనో ప్రణాళిక వేసేశాను. కష్టమో, నష్టమో మన ఆస్పత్రికంటూ ఒక సొంత బిల్డింగ్ అంటూ ఉండాల్సిందే అని నిశ్చయించుకున్నాను. ఐ డిసైడెడ్. ఆఁ. ఓలక్ష మనది కాదనుకుంటే సరి.

కామేశం : శుభస్య శీఘ్రం అన్నారు. ఇంకా ఆలోచనెందుకు? తొందరగా కట్టించేసెయ్యండి.

ప్రజా : ఆలోచన! అది ఆలోచన దశ దాటి, ఆచరణదశ దాటి, సంపూర్తిదశకు చేరుకుంటున్నది. ప్రారంభోత్సవం ఎవరిచేత జరిపించాలా అన్నదే ప్రస్తుత సమస్య. దటీజ్ ది ప్రాబ్లమ్ ఆన్ హ్యాండ్. ఆఁ. పరిషత్తు ఛెయిర్మన్‌ను పిలిస్తే రాకపోడు. మనకు బాగా కావలసినవాడు.

కామేశం : అయితే ఇంకేం? వెంటనే కానిచ్చేయండి.

ప్రజా : అంత తొందరపడనికిరాదు. అన్నిటికి అతిగా తొందరపడితే గుండెజబ్బొస్తుంది తెలుసా? వుష్ షుష్ థింక్ ఓవర్ ఆఁ. అంచేత, అతనిద్వారానే ఎవరినన్నా మినిష్టర్ని పిలిపిద్దామా అనికూడా ఆలోచిస్తున్నాను.

కామేశం : పోనీ, ఒకపని చేద్దామా?

ప్రజా : ఏమిటది?

కామేశం : బిల్డింగ్ ఎంతెంత కాలండో పూర్తవుతుంది.

ప్రజా : ఎంతో కాలమా? పదిరోజుల్లో సర్వం సిద్ధంకాదూ?

కామేశం : మరో పదిరోజులు ఆలస్యమైనా ఫరవాలేదు. సెంట్రల్ హెల్త్ మినిష్టరు నెలాఖరుకు హైదరాబాదు వస్తున్నారు. ఆయన్నే ఈ కాస్త దూరం కూడా రప్పించేసి మనపనికి ఉపయోగించుకుంటే?

ప్రజా : దివ్యంగా ఉంటుంది కానీ, ఆయన రావద్దూ?

ప్రజా : వెరీగుడ్. నేనిప్పుడే వస్తాను. (లోపలికి వెళ్ళాడు.)

కామేశం : ఆపేషెంట్‌కి ఎంతకాలంగా నేమిటి జ్వరం?

మాధవ : ఓ! ఇప్పటి మాటా? కనీసం ఒక నెలైనా ఉంటుంది.

కామేశం : ఇక్కడ చేరి ఎన్నాళ్ళయింది?

మాధవ : ఏది పూర్తిగా రెండు రోజులు కాలేదు.

కామేశం : అయితే ఇంకా అబ్జర్వేషన్ లోనే ఉండి ఉంటుంది కేసు.

మాధవ : ఏమోమరి. అదంతా డాక్టరుగారికి సంబంధించిన విషయం. అందులో మన జోక్యం అనవసరం.

కామేశం : మరోలా అనుకోవద్దు మా నాన్నగారు ఆదుర్తి సాంబశివరావుగారని - పేరు వినే ఉంటారు - తెనాలిలో పేరు మోసిన డాక్టరు వంశంలో ఆ వాసన కాస్త ఉంది గనుక ఆసక్తితో అడుగుతున్నాను గానీ. లేకపోతే, రిప్రజెంటేటివును నాకు ఎందుకీ విషయాలన్నీ?.... డాక్టరుగారు నొచ్చుకున్నట్లున్నారు.

మాధవ : ఆఁ! ఆయన నొచ్చుకోటానికేమిటి లెండి!

ప్రజా : (వస్తూ) సాంబయ్యా! సాంబయ్యా!

మాధవ : సార్!

ప్రజా : ఎవరిగురించీ, మాట్లాడుకుంటున్నారు?

మాధవ : ఆఁ! డాక్టరుగారి విషయం లేండి.

ప్రజా : పోనీలేకానీ, ఇప్పుడు నువ్వు టెంపరేచర్ చూసొచ్చావు చూడు-బెడ్‌నంబర్ 5 ఏ కదూ? హీ ఈజ్ వెరీ వీక్.... ఔను-ఏ డాక్టరు విషయం?

మాధవ : మనూరు కాదులేండి.

ప్రజా : సరే, ఏమన్నావు? ఎంసెంబర్ 5 ఆఁ! హీ ఈజ్ వెరీ వీక్. సెలైన్ ఎక్కించాలి. ఆ విషయం మిప్పుడు పేషెంట్‌కు తెలియకూడదు. తెలిస్తే ...

మాధవ : గుండె జబ్బొస్తుంది.

ప్రజా : యస్. ఎగ్జాక్ట్లీ డిస్టర్బెన్స్ లేకుండా తలుపు వేశాను. ఎవరూ తియ్యొద్దు. నేనోసారి ఆ ఇంజనీర్‌గారింటికి వెళ్ళి ఆయన తండ్రికి ఇంజక్షన్ చేసొస్తా.... ఇంటికి రావడం నాకు కుదరదయ్యా బాబూ అంటే వినడాయన. ఇంకొకళ్ళవైద్యం ఆయనకు గిట్టదు. చచ్చిపోతున్నాననుకోండి .... ఆఁ! నర్సు రాగానే బెడ్ నంబర్ 1, 3, 6 అండ్ 7 - వాళ్ళ నలుగురికీ మొదటి డోసు మందివ్వమని చెప్పు. ఎవరెవరికీ? బెడ్ నంబర్ 1....

మాధవ : 3, 6 అండ్ 9

ప్రజా : యస్. ఇక 4, 8 వాళ్ళ వాళ్ళొస్తే ఇవాళ డిశ్చార్జి చేసేస్తున్నాం - సాయంత్రం వచ్చి తీసుకెళ్ళమని చెప్పు. దే ఆర్ క్వైట్ నార్మల్. వాళ్ళు బద్ధకిస్తే మళ్ళీ మనకు వెద్చుకు ఇచ్చింది. ఆఁ! వస్తా (వెళ్ళి వెంటనే తిరిగి వచ్చి ఒక చీటి వ్రాసి మాధవరావుకు ఇస్తూ) ఆ సుబ్బయ్య కివాళ మందు మారుస్తా మన్నాంగా? అతనొస్తే ఈ ఇంజక్షన్ తెచ్చుకొమ్మని చెప్పు [వెళుతున్నాడు.]

కామేశం : బెడ్ నంబర్ 2 విషయం మరచిపోయారు డాక్టర్:

ప్రజా : మర్చిపోయానా? సాంబయ్యా! నువ్వెందుకయ్యా, ఇక్కడుంది? నేను మర్చిపోయిన విషయాలు ఎప్పటికప్పుడు గుర్తు చేస్తుండాలని చెప్పానా? ఆఁ!

మాధవ : ఆ పేషెంట్‌ని నిన్న సాయంత్రం డిశ్చార్జి చేశారు కదండీ? ప్రస్తుతం ఆ బెడ్ ఖాళీ

ప్రజా : ఔనయ్యా, మర్చేపోయాను. వస్తాను. (వెళ్ళబోయి వెనక్కి-తిరిగి కామేశంతో) అన్నట్లు - మీరిక్కడే వున్నారు కదూ? సాయంత్రం కనిపిస్తారేంటి?

కామేశం : వెంటనే వచ్చేస్తా మంటునారు గా? పోనీ - వెయిట్ చేస్తాలెండి

ప్రజా, ఓ! నిరభ్యంతరంగా. కూర్చునుండండి. ఇప్పుడే వస్తాను (మాధవరావుతో) తలుపు జాగ్రత్త సుమీ! (వెళ్ళాడు.)

కామేశం : బహు సరదా మనిషండీ.

ఏప్రిల్ 25 విడుదల!

యన్.టి.ఆర్ (చాణక్యచంద్రగుప్త) ముఖచిత్రంతో

కినిమా

ఆధునిక మాసపత్రిక

ఎడిటర్
నందగోపాల్

పబ్లిషర్
కల్పనా నందగోపాల్

తొలి విశేష సంచిక
1/4 క్రౌన్ 110 పుటలు
వెల రూ. 3/-

సాధారణ సంచిక
68 పుటలు వెల రూ. 2/-

పూర్తి ఆఫ్‌సెట్ ముద్రణ

అందాలు చిందే వర్ణ చిత్రాలు

అరుదైన ఛాయా చిత్రాలు

ప్రసిద్ధతారల, సినీప్రముఖుల ప్రత్యేక రచనలు

సరికొత్త శీర్షికలు

ఫొటోఫీచర్స్

కార్టూన్లు - కవితలు - పజిల్స్

కినిమా
9-A, బజుల్లారోడ్
టినగర్, మద్రాసు-600017

"దాన వీర శూర కర్ణ"
కేలండర్ 1 రూ.
ఏజంట్స్‌కు 25% కమీషన్

ప్రజాపతిగారు. ఆయన ఎదటవుంటే చాలు - కాలం ఇట్టే దొర్లిపోతుంది. (గేటు చప్పుడయింది.)

మాధవ : వినేవాడుండాలే గానీ, అల్లిప్పుడే నంచుకున్నంత తేలిగ్గా చెబుతాడు కబుర్లు.

కామేశం : ఆ చెప్పే పద్ధతి గూడా బలే గమ్మత్తుగా వుంటుంది.

మాధవ : కొత్తవాళ్ళకట్లానే ఉంటుంది లెండి.

కామేశం : ఏం. మీకు నచ్చదేంటి?

మాధవ : నాకు రోజూ ఉండే భాగోతమేగా?

కామేశం : కాస్త వివరణ ఉంటేగానీ, విషయం కొరుకుడు పడేలా లేదు.

మాధవ : ఏమవసరం లేదు. సాయంత్రందాకా ఇక్కడే ఉంటే మీకే అర్థమవుతుంది.

కామేశం : మీరిక్కడ ఎంతకాలంగా పని చేస్తున్నారు?

మాధవ : కావటానికి రెండు నెల్లేకానీ, రెండు జన్మల అనుబంధం

కామేశం : అదేంటండోయ్!

మాధవ : ఒక్కొక్క కొత్తమనిషి వచ్చినప్పుడల్లా ఒక్కొక్క కొత్తఅవతారం ఎత్తుతుంటాడీయన (చేతిలోని చీటీలు చింపేస్తూ) చూశారుగా? హోటలు గుమాస్తా కాస్త తీరిక చిక్కితే వరుసగా కాఫీ బిల్లులు వ్రాసిపడేసినట్టు, రోగుల్లేకపోయినా అక్కడ కూర్చుని చీటీలు వ్రాసిపారేస్తుంటాడీయన.... ఒక్కటి కాదు. లక్షనటనలు చెయ్యమనండి. నన్ను వంతపాడమంటేనే నాకు చిర్రెత్తుకొస్తుంది.... ఒక్కరోజు నేను రావటం కాస్త ఆలస్యమైతే, మంచినీళ్ళు లేకుండా మిరపకాయ కొరికినవాడిలాగా అంతటి డాక్టరు వరండాలో అల్లాడాల్సిందే గదా?

కామేశం : ఆయనకన్నా మీకే వైద్యం బాగా తెలుసునంటారు!

మాధవ : అబ్బే. వైద్యం విషయంలో ఒకరు బీరకాయైతే ఇంకొకరు పొట్లకాయ.

కామేశం : అంటే?

మాధవ : రెండూ చప్పిడికూరలే కదండీ?

కామేశం : ఓహో! మీరుచెప్పేది దేన్ని గురించి?

మాధవ : ఆఁ! పొద్దున్నే ఈ ఆస్పత్రి తాళం తీసేది నేను.

కామేశం : ఆఁ!

మాధవ : ఔను, సాక్షాత్తూ నేను తాళం తీస్తేనే ఎవరైనా లోపల అడుగు పెట్టేది.

కామేశం : మరి రాత్రిపూట ఇంపేషెట్ల గతేమిటి?

మాధవ : ఇంపేషెంట్లా? వాళ్ళెవరు?

కామేశం : అదేనండీ, లోపలున్న రోగులు

మాధవ : అయ్యా! అక్షయపాత్రనుంచి అన్నం తెప్పించినట్లు శూన్యంలోనుంచి రోగులను సృష్టించటానికి ప్రజాపతిగారేమన్నా నిజంగా ప్రజాపతి - అంటే బ్రహ్మదేవుడనుకున్నారేమిటి? లోపల రోగి కాదు గదా పచ్చకు మందమన్నది కూడా కనిపించదు.

కామేశం : అదేమిటండీ? మీరు ఇందాక టెంపరేచరు చూసి రాలేదూ?

మాధవ : డాక్టరుగారు చెప్పారు; చేశాను.

కామేశం : 106 డిగ్రీలుందన్నారు.

మాధవ : అవును, ఉంది గాబట్టే అన్నాను.

కామేశం : ఏం, తమాషాగా ఉందేమిటి? నేను కూడా చూశాను థర్మామీటరు.

మాధవ : ఓఅదా, మీఅనుమానం? థర్మామీటరు వెనక్కు తిప్పివిదిలిస్తే 106 ఏ కాదు, 115 కూడా చూపిస్తుంది.

కామేశం : ఎందుకట్లా చెయ్యటం?

మాధవ : అయ్యా! అమావాస్యకొకరూ, పౌర్ణమికొకరూ తప్పించి ఈ ఆస్పత్రికి సాధారణంగా ఎవరూ రారు.

కామేశం : కొంపదీసి ఇది పిచ్చాసుపత్రేమిటి?

మాధవ : పిచ్చాసుపత్రి కాదుగానీ, దీనికి పిచ్చి డాక్టరాసుపత్రని పేరున్నమాట మాత్రం వాస్తవం. అందుకనే మాకు రోగుల కరువు. డాక్టరు దగ్గిర రోగుల్లేరంటే అవమానంకదా? అందువల్ల, మీలాంటివాళ్ళెవరన్నా వచ్చినప్పుడు ఇట్లా నాటకమాడి సంతృప్తిపడుతుంటాడీయన.

కామేశం : బాగుంది. మరి మీ సంగతేమిటి?

మాధవ : (కంగారుగా) నా సంగతేమిటి!

కామేశం : మీకు జీతం అది ఎంతిస్తారు? ఎలా ఇస్తారు!

మాధవ : అబ్బే! నేను జీతంకోసం పని చేస్తున్నాననుకున్నారా? ఏదో కాలక్షేపం. ఉన్న విద్యను ఎందుకు వృధాచెయ్యాలీ అనే తపనే తప్ప, నాకు దీనిమీద ఆధారపడవలసిన అగత్యం లేదండోయ్! భగవత్కృపవల్ల

పూర్వీకులు విడిచివెళ్ళింది – నలుగురికి పెట్ట డానికి చాలకపోయినా, నా కుటుంబానికి లోటు లేకుండా సరిపోతుంది

కామేశం : ఏమో – నాకేం నమ్మశక్యంగా లేదు

మాధవ : ఉత్తి గొప్పలు చెప్పుకునేవాణ్ణి కాదండోయ్. నేను

కామేశం : మీ సంగతి కాదంటీ. డాక్టరు గారు....

మాధవ . ఆఁ అలా అడిగారు – అందంగా వుంది. ఒక్క విషయం చెబు తాను డాక్టరుగారు వస్తూ, వెళ్తూ ఆ సిగరెట్ డబ్బా పట్టుకుంటారే – ఇన్నాళ్ళయి చూస్తూ ఉన్నాను ఒక్కసారంటే ఒక్కసారి సిగి రెట్ కాల్చినపాపాన పోలేదు. ఆ యాష్ట్రే లేదూ – అది మీ టోటి వాళ్ళు ఎవరన్నా వాడితే తప్ప ఎప్పుడూ, అప్పుడే వేసిన విస్తరిలాగా శుభ్రంగా ఉంటుంది.

కామేశం : భలే విచిత్రంగా వుందే :

మాధవ : ఆఁ పస్తుండి పెదిమలకు పెరుగు పూసుకున్నట్లు – అంతా పటాటోపం.

కామేశం : దాన్నిహాస్తా మీరు చిదంబర రహస్యం చేసేశారు !

మాధవ : బహు భేషుగ్గా – పెరుగ్గారెలాంటి మాట చెప్పాడు. (నవ్వాడు)

కామేశం : మిమ్మల్ని చూస్తూ – చాలా సేపట్నుంచి – ఎక్కడో పరిచయమైన ముఖం అనుకుంటున్నాను. గాని, సరిగా గుర్తు దొర కటం లేదు. ఈ నవ్వుతో ఆ భావం మరింత దృఢపడింది. ఇదుగో కంపౌండరుగారూ ! నిజంగా మిమ్మల్నెక్కడో చూసినట్లుందండీ.

మాధవ : నన్నా ? అహఁ చూసుండరు లేండి.

మాధవ : అసలింతకీ మనదే ఊరు ?

మాధవ : అబ్బో ! చాలా దూరం లేండి.

కామేశం : విశాఖపట్నమా ?

మాధవ : అంటే ?

కామేశం : అబ్బే ! పిచ్చానుపత్రిని కాదు లేండి.... పోనీ, నెల్లూరా ?

మాధవ : ఊఁహూఁ !

మేశం : అమ్మ ! దొరికాడయ్యా, మిడతం భొట్లు.

మాధవ : ఆఁ.

కామేశం : ఆఁ సిది బందరు కదూ ?

మాధవ : బందరంటే. బందరు. బందరే: కాదు.

కామేశం, ఇదుగో ఊరికే బుకాయించ బోకు. లక్కీస్టార్ హోటల్లో నువ్వు పని చెయ్యలేదూ ?


# 35 వయస్సంటే అలసట, నీరసం ఆ వయస్సుకు వాడాల్సింది–ఒకాసా




35 సంవత్సరాలు వయస్సు దాటిన మీ శరీరం అలసట, నీరసం రాకుండా కాపాడే రసాయినపదార్థాలను మునుపటిలా సరిపడిగా తయారు చేస్తూ. అప్పుడు మీకు నిజంగా కావల్సినవి–మీ ఆరోగ్యాన్ని తిరిగి సమకూర్చే ఒకాసా టానిక్ బిళ్ళలు

**ఒకాసా**

35 వయస్సు దాటిన వారికి తిరిగి ఆరోగ్యాన్ని సమకూర్చేది

OKASA CO PVT LTD ,12K Gunbow Street, P B No 396, Bombay 400 001

ముచ్చట గొలుపు ముగువ ముంగురులకు కారణము

# కేశవర్ధిని

నల్లని మృదువైన ముంగురులు నెరజాణ అందమును చిందచేయును. మీ కేశములు రాలిపోవునని భయపడవద్దు మీ ఇష్టప్రకారము కేశవర్ధిని కొబ్బరి నూనెతోకాని మంచినూనెతోకాని కలిపి ఉపయోగించవచ్చును. చిన్నప్పటినుంచి కేశవర్ధిని ఉపయోగించుట మీ మంచి అలవాటు! సెంచండి మీ ప్రేమికులకుగాని, మీ భర్తకుగాని, కేశవర్ధిని ఉపయోగించుటవలన కలిగిన మహాత్తరమైన మార్పును విశదపరచండి.






కేశవర్ధిని ప్రాడక్ట్స మద్రాసు

KP-1004-TE

కన్నెల కలల పంట
కేశవర్ధిని మీయింట
ఆనాడు, ఈనాడు, ఏనాడు
కేశపోషణ దారులు

మాధవ: (గబుక్కున కాళ్ళమీదపడి) బాబ్బాబు : ఈ విషయం బైట పెట్టకండేం ? మీకు పుణ్యముంటుంది. ఏదో ఇక్కడ మర్యాదగా బతుకుతున్నాను.

కామేశం : అసలు నీ ఉపమానాలు చూసే అనుకున్నాను. ఇదేదో హోటలు సర్వరు బాపతని. ఆలోచించగా ఆలోచించగా నిన్నెక్కడో చూసినట్లే అనిపించింది. సరే– ఇప్పుడు తేలిపోయె; ఇంతకీ నీకు కాంపౌండింగ్ సర్టిఫికెట్ అదీ ఉందా ? పప్పుతిద్దు సామెతేనా ?

మాధవ :ఏదో మా ఊరి ఆచారిగారి దగ్గర నేర్చుకున్న ధర్మామీటరు చూశటం. మూ ది మందు పొడవటం తప్ప నాకే పాండిత్యమూ లేదు. ఉదర నిమిత్తం ఈ వృత్తి చేపట్టి మర్యాదగా కాలక్షేపం చేస్తున్నానే తప్ప నా మనస్సులో వేరే దురుద్దేశ్యం ఏమీ లేదు.

కామేశం: మనకార్యం చేస్తున్నావులే. సరేకానీ, అప్పుడు మీ హోటల్లో ఓ కాటన్ మార్కెట్ ఏరుడుండేవాడు – అతను . . ఉండు . . . నువ్వే నట్టుంది కదూ. జీతం అంతా కాటన్‌మార్కెట్‌కి తగలేసి ఇంట్లో పస్తులు పెట్టేవాడివిట ; ఇంకా పందాలు కాస్తూనే ఉన్నావా ?

మాధవ ; లేదులేదు. ఎప్పుడోమానేశాను పెళ్ళాంతోసహా ఈ ఊరొచ్చేసి. గౌరవంగా ఉన్నంతలో హాయిగానే బతుకుతున్నాను. ఒక్కసారిగా ధనవంతుణ్ణి కావాలని దురాశతో ఉన్నదికాస్తా ఊడ్చేసుకున్న ఆ పాడుకాలం. తలుచుకుంటే కన్నీళ్ళొచ్చేకాలం గడిచి పోయింది. ఇప్పుడు ఆనందంగా ఉంది.

కామేశం: నీకు ఆనందానికేంలే. పిత్రార్జితం ఉండె నలుగురికి పెడతావు నువ్వుతింటావు కాలక్షేపం కోసం ఉద్యోగం చేస్తావు.

మాధవ: చచ్చినపాము నింకా ఏం చంపుతారు ! లెంప లేసుకున్నానుగా ?

కామేశం : ఔను– నీ పేరు సాంబయ్య కాదే ఈ ప్రజాపతిగారు ఆరోహణావరోహణలతో కోకిల కూసినట్లు సాంబయ్యా సాంబయ్యా అంటాడు. పేరు కూడా మార్చుకున్నావేమిటి.

మాధవ: కోకిల కూతా! మూడు పెసా రోస్టు అన్నంత జోరుగా పిలుస్తాడు. అది వింటుంటే నాకు మాత్రం ఆవకాయ నంచుకుంటూ కసిక్కున వేలు కొరుక్కున్నట్లుంటుంది. అసలు నా పేరు మాధవరావు.

కామేశం , ఆఁ ఔను. గుర్తొచ్చింది.

మాధవ : (డాక్టరు కుర్చీ చూపుతూ) ఈ మహానుభావుడి దగ్గర ఇంతకుముందున్న కంపౌండరు పేరు సాంబయ్యట; ఈయనకు సేవ చేసి చేసీ పాప మతడు చచ్చిపోయాడు. నేను కూడా చచ్చేదాకా నన్ను సాంబయ్యా అనే పిలుస్తాట; నేను పలకాలిట; ఈ పిచ్చి డాక్టరుతో వేగలేక ఎప్పుడో ఒకప్పుడు నేనూ చావటం ఖాయం.

(గేటు చప్పుడయింది.)

మాధవ ; అదుగో–అప్పుడే వచ్చేసినట్లున్నాడు మహానుభావుడు. మీకు దణ్ణం పెడతాను. నా రహస్యం మాత్రం బొక్కనియ్యకండి.

గోపాలం ; (వస్తూ) ఆస్పత్రిలో పర్సు గల్లంతు.

మాధవ ; అదేమిటి! డబ్బేమన్నా పారేసుకున్నా వేంటి?

గోపాలం ; డబ్బులా? ఓహో, పర్సంటే నిజంగా పర్సే ననుకున్నా రేమిటి? పర్సంటే కాదండీ–నర్సు.

కామేశం : అబ్బో! ఆయుర్వేదానికి కూడా అందేలా లేదే, ఈ కేసు?.... ఇతనెవరు?

మాధవ ; ఇతను.... .... ....

గోపాలం : నన్ను గోపాలం అంటారు లేండి. ఈ వద్యశాలతో–అబ్బే వైద్యశాలతో నాకు చాలా ఘనిష్ఠ సంబంధం ఉంది.

కామేశం : పాపం! అతిదీర్ఘ అనారోగ్యం కాబోలు!

గోపాలం ; అదేం కాదండోయ్ ! జీవితంలో ఇంతదాకా నెలతప్పి ఎరగను.

ఇద్దరూ ; ఆఁ!

గోపాలం ; ఛఛ! తలనెప్పి ఎరగనని నా ఉద్దేశం. ఈ అచ్చుతప్పులు నామానం తీసేటట్లున్నాయి.

కామేశం : ఇంతకీ మీరు.... ....

గోపాలం ; దానికే వస్తున్నా. ఒక్క వారంరోజులు ఓపికపడితే. అనన్య ప్రచారం గల ఒక తెలుగు దినపత్రికలో నాపేరు చూడవచ్చు.

కామేశం : "కనిపించుట లేదు; మతిస్థిమితం లేక ఇల్లు విడిచి వెళ్ళాడు" అనా ?

గోపాలం ; అరే! బలే పట్టేశారండీ

మాధవ : అతను పత్రికలో ఉద్యోగం చెయ్యబోతున్నాడు లేండి.

గోపాలం ; అంతేకాదు. నేను తరచుగా కథలూ, గేయాలూ కూడా వ్రాస్తుంటాను. ఇంతదాకా ఎవరూ వేసుకోలే దనుకోండి.... మీరేం అనుకోకూడదు. నాకు సిగ్గు కాస్త తక్కువలేండి. అంటే మరేంలేదు కొత్త వాళ్ళున్నారని బిడియపడను–అని నాభావం.

కామేశం ; ఏమాత్రం తప్పులేదు. పైగా సౌకర్యమే ఉంది. అట్లా చెప్పుకోకపోతే, మనం కథలు వ్రాసే వాళ్ళమని పరస్పరం తెలుసుకునే అవకాశ మెట్లా కలుగుతుంది?

గోపాలం : పరస్పరమా?

కామేశం ; ఔను.

గోపాలం ; నిజంగా?

కామేశం , ఊఁ!

గోపాలం ; ఓ! గురువుగారి దర్శనానికి– అబ్బే – చమత్కారానికి హ్యాట్స్ – ఆఫ్.

మాధవ ; ఏమిటయ్యా, నీ కేకలు?

గోపాలం : మీకర్థం కాలేదా? కాదులేండి. తను కూడా రచయితనని – నిగూఢంగా వారి వెల్లడింపు; గోపాలంచే గురువుగా గుర్తింపు! ఇప్పుడు తెలిసిందా?

మాధవ : అట్లయితే ఇంకేం? కుర్మాలాగా ఒకరికొకరు తోడయ్యారన్నమాట!

కామేశం ; 'మా ప్రాణాలు తియ్యటానికి' అనేనా, మీ అభిప్రాయం?

మాధవ ; ఎంతమాట!

గోపాలం ; బలే బాగుంది గురువుగారూ! ఇంతకీ తమరి గేరు. ఛ ఛ – పేరు సెలవిచ్చారు కారు.

మాధవ ; వారు – కామేశం గారని ....

కామేశం. మెడికల్ రిప్రజెంటేటివుని. పూర్తిపేరు ఆదుర్తి కామేశం. రచనలకు మాత్రం పేరులోని కొన్ని అక్షరాలను తీసుకొని "ఆకాశం" అని కలంపేరు వాడతాను.

గోపాల : ఆకాశం! పేరు బాగా విన్నట్లే వుంది.

మాధవ : ఆకాశమంటే శూన్యమని గదూ!

కామేశం : ఔనుగానీ, బందరులో ...

మాధవ ; కంగారుపడి ఆఁ ఆఁ, ఆకాశమంటే అంతటా వ్యాపించినదని కూడా. మీ రచనలకు అంత వ్యాప్తి ఉన్నదని ....

కామేశం : బందరులో ఒకసారి ఒక అభినందన సభలో అలానే అడిగితే ఇలానే సమాధానం చెప్పాను. మీరూ చక్కగా గ్రహించారే!

గోపాలం : కొంపదీసి మీరు పీడా – అబ్బే– మీరు కూడా ఒక రచయితే నేంటి?

మాధవ ; రామరామ! నాకా విషయాల్లో ఏమాత్రం ప్రవేశమున్నా, మజ్జిగన్నంతో నెయ్యేసుకున్నం తొట్టు.

కామేశం : ప్రత్యేకంగా అడగాలిటయ్యా? ఆయన ఉపయోగించే ఉపమానాలు వింటే అర్థం కావటం లేదూ?

మాధవ : ఏమిటి?

గోపాలం : ఏమిటేమిటి? మీలో ఒక వర్ధమాన రచయిత దాగి ఉన్నాడని — అప్పే దాగి ఉన్నాడని

మాధవ : బాబ్బాబు! నాకు అంతలేసి ఆశల్లేవు ఏదో ఈ విధంగా బతకనిస్తే ధన్యుణ్ణి [గేటు చప్పుడయింది.]

కామేశం : సరేలెండి. ఎవరో వస్తున్నట్లుంది.

గోపాలం : ఈ సారి కూడా మాలతై యుండదు.

మాధవ : కాకపోతే డాక్టరుగారై యుండాలి.

ప్రజా : [వస్తూ] ఔను. నేనే.

కామేశం : మీకు నిండు నూరేళ్ళాయుష్షండీ.

ప్రజా : అంతేం చేసుకోను! కాస్త తగ్గించకూడదూ?

గోపాలం : గురువుగారు చెప్పిం తరవాత ఇంక మరుగు లేదు — ఛ — తిరుగు లేదు ఒక్క క్షణం తగ్గితే నేనొప్పుకోను.

ప్రజా : ఏమిటో — గోపాలం చుట్టరికం కలిపేస్తున్నాడు?

ప్రజా : కామేశంగారు కూడా కథలు వ్రాస్తారట.

ప్రజా : దాంతో అటు చేరిపోయా వన్నమాట! .... నీకెప్పుడూ చెప్పలేదు గానీ, గోపాలం, చిన్నప్పుడు నేనూ వ్రాసేవాడినే నోయ్! ఐ వజ్ యె రైటర్ టూ. ఆఁ!

గోపాలం : ఓహో! డాక్టరుగారు కూడా రచయితల జాబితాలో చేరిక; మీరూ కలవాలని కోరిక; వి. మాధవరావుగారూ!

కామేశం : ఇంకా నయం! మాధావకవళ రావనలేదు.

మాధవ : బాబ్బాబు! నీకు పుణ్యముంటుంది వంకాయకూరలో బొద్దింక పడ్డట్టు — ఆ అచ్చుతప్పులు నా పేరులో మాత్రం పడనివ్వకయ్యా!

ప్రజా : నీ అచ్చు తప్పులంటే ఇతనికి ఐలే భయమోయ్! హి ఈజ్ స్కేర్డ్. ఆఁ!

గోపాలం : మొదటక్షరం బదులు 'పె' వేస్తానని భయమేమిటండీ! అంత పని చెయ్యను లెండి.

మాధవ : ఏమో ఎవడు చూడొచ్చాడు?

ప్రజా : సాంటయ్యా! వాళ్ళు రచయితలయ్యా! అచ్చుతప్పులేంటి? కావాలనుకుంటే కథలు రాసేస్తారు మనబోటి వాళ్ళ మీద.

కామేశం : ఆఁ! ఏం కథలో లెద్దురూ?

నా మటుకు నేను కాగితం మీద కలం పెట్టి పూర్తిగా రెండేళ్ళయింది.

ప్రజా : ఎందుకుట?

కామేశం : ఒక్కటా, కారణం? ఒక్కోసారి లోకంలో జరుగుతున్న దురంతాలు చూస్తుంటే గుండె తరుక్కుపోతుంది. ఒక్కో మనిషి ఇరుక్కుపోయిన దారుణ విషవలయం గాలమేసి రక్తనాళాల్ని పీకేసట్టుంటుంది. ఐనా. అన్నిటి గురించి వ్రాయలేం ఎందుకో తెలుసా? మన శ్రమకు తగిన ప్రతిఫలం లభించదు.

మాధవ : మీరు చెప్పేది డబ్బు గురించా?

కామేశం : నేను చెప్పింది అది కాదనుకోండి. కానీ, అదీ నిజమే. పడే శ్రమకీ, పారితోషికానికీ ఏమాత్రం సంబంధముండదు. అదే ఉత్సాహాన్ని చంపేస్తుంది.

ప్రజా : నిరుత్సాహ పడకూడదు. ఊరికే నిరుత్సాహపడితే గుండెజబ్బొస్తుంది తెలుసా? బి కంటెంటెడ్. ఆఁ!

మాధవ : మా శేఖరానికి మాత్రం ఆ బాధలేదు.

కామేశం : అంటే?

మాధవ : వాళ్ళిచ్చే డబ్బుమీద ఆధారపడవలసిన అవసరం లేదు. ఎక్కడా తొక్కనంత ఆస్తి

కామేశం : శిష్యుడు బాగా ధనవంతుడన్న మాట.

గోపాలం : ఆఁ! ఏదో....

మాధవ : వెల్లుల్లి వాసనలాగా ఉన్న విషయం దాచుకుంటే దాగుతుందిటయ్యా?

గోపాలం : నా ఉద్ధరింపు ఏం లేదులెండి. తండ్రి మరణం; తనయునికి ఆస్తి సంక్రమణం!

ప్రజా : తండ్రి మిగిల్చిపోయింది ఏం సామాన్యమైన ఆస్తా? ఆయన కొని వుంచిన షేర్లమీద వచ్చే డివిడెండ్లకే ఇన్‌కమ్‌టాక్సు కడుతున్నావు గదా?


గోపాలం : అది పెద్ద విశేషమేమిటి లెండి!

ప్రజా : మరింక విశేష మేమిటంటావు?

మాధవ : మద్రాసులో ఉన్న ఇంటి అద్దె కన్నా అద్దెక్కు వేమిటి?

ప్రజా : బహు చెప్పొచ్చావు గానీ, పది హెక్టారాల సుక్షేత్రం కన్నా ఆ ఇల్లు గొప్పేమిటి?

మాధవ : బలేవాళ్ళుకాదండీ. పంచదార



ఫ్యాక్టరీ వాటాకన్నా ఆ పొలం గొప్పదన్న మాట!

కామేశం: అబ్బబ్బ! ఇదంతా మీఆస్తి కాదుకదండీ? మీ రెండుకిట్లా కీచులాడు కుంటారు?

గోపాలం: ఆస్తి దేముదండీ? ఇవాళుంటుంది, రేపు పోతుంది.

మాధవ: ఆ మాట నేనొప్పుకోను. కాఫీలో శాక్రీనులాగా ఒకపట్టాన కరిగే మాత్రపు ఆస్తా ఇది?

ప్రజా: కరగడానికేం కొండలైనా కరుగుతాయి. మనవాడి బుద్ధి మంచిదికాబట్టి సరిపోయింది గాని!

కామేశం: అదుగో మళ్ళీ మొదలుపెట్టారు.



గోపాలం : నేనంటే వాళ్ళకున్న అభిమానం అటువంటిది

ప్రజా : కాదూ మరి గోపాలం, నాదో సలహా. ఇలా ఉద్యోగానికని ఊరువిడిచి వెళ్ళే కన్నా, నువ్వే ఒక పేపరు పెట్టేసెయ్య కూడదూ? నీకు సరదా తీరుతుంది; నలుగురికి బతుకుతెరువు చూపించినవాడివీ అవుతావు.

మాధవ : పాలకోవాలాంటి ఆలోచన. స్వతంత్ర వృత్తి ఎప్పుడూ ఉత్తమం. ఒకడి మోచేతికింది నీళ్ళు తాగటం అంతటి నీచం మరొకటి లేదనుకో. కలవాడికి నీకేం కర్మ?

ప్రజా : అదినరే లేవయ్యా. అట్లాచేస్తే గోపాలం, మాలతి మనయెదటే వుంటారు.

గోపాలం : నిజమే సుమా ! నే నివన్నీ ఆలోచించనేలేదు. ఈ ఉద్యోగం కొంతకాలం చేసి సులువు బలువులు తెలుసుకున్న తరువాత మీ సూచన తప్పక పాటిస్తాను.

ప్రజా : అప్పుడు కామేశంగారు మళ్ళీ కలంపట్టి నీతో సహకరిస్తారు.

గోపాలం : "ఆకాశం" పునరవతరణ: మన పేపరు పరపతి విస్తరణ: అంతేకదు, గురువుగారూ?

కామేశం : దానికేం భాగ్యం? నీ పేపరు మొట్టమొదటి ఇష్యూకు దిగంతాలు దద్దరిల్లి పోయే బ్రహ్మాండమైన కథ పంపించనూ?

మాధవ : ఏమిటండోయ్ ! అవపెట్టిన కూరలాగా బహు ఘాటుగా చెప్పేస్తున్నారు. కథ వ్రాసే ఉంచా రేమిటి?

కామేశం : ఇంకా కాగితంమీది కెక్కించ లేదుగానీ, కొంతకాలంగా ఒక కథ నా మనస్సులో మెదులుతున్నది. ఎంత ఆలోచించినా, ముగింపు మాత్రం తట్టకుండా ఉంది. మీకభ్యంతరం లేకపోతే ఆ కథ చెబుతాను ముగింపు అందరం కలిసే ఆలోచించవచ్చు

గోపాలం : అభ్యంతర మేమిటి ? అహరహం ముదావహం.

మాధవ : వేరేపనేమైనా ఉంటేగా?

ప్రజా : సాంబయ్యా! కాప్పేపు........

మాధవ : మాట్లాడాను లేండి

ప్రజా : ఆం! మాకు చక్కటి కాలక్షేపానికి గోపాలం దొరికాడు. ఈ రోజు మీరు కూడా రావటం మా అదృష్టం.

గోపాలం : మొదలు పెట్టండి, గురువుగారూ!

కామేశం : (ఒక్కక్షణం ఆలోచించి) అదో మహామారైన ఊరు. అంటే, నాలుగైదు సినిమా హాళ్ళూ, ఓ కాలేజీ, పదిపన్నెండు వైన్‌షాపులూ ఉన్న ఊరు. ఆ ఊళ్ళో - ఒక రూములో ఐదారుగురు కాలేజీ స్టూడెంట్సు ఆశగా, ఆబగా ఎవరికోసమో ఎదురు చూస్తున్నారు. కాలం గడుస్తున్నది. వాళ్ళ ముఖాల్లో ఆశ స్థానాన్ని నిస్పృహ ఆక్రమించుకునే వేళకి ప్రకాశం ప్రవేశించాడు. "ఛఛ! బ్యాంకుకు కూడ టైమింగ్స్ ఏమిటో! మనం దాచిపెట్టిన డబ్బుతో జీతాలు తీసుకుంటూ, మన డబ్బు మనకివ్వడానికి రూల్సు చెబుతారు. ఇంకొక్క పదినిమిషాల సేపు పనిచేస్తే కొంపలు మునుగుతాయి. కాబోలు. ఏమైనా రేవణ్నుంచి ఓ నాలుగైదొందలు ఎప్పుడూ జేబులో ఉంచుకుంటుండాలి" అని రుసరుసలాడాడు ప్రకాశం.

మాధవ : హీరో వాగా ధనవంతు డన్న మాట !

ప్రజా : ఇష్షు, గోల చెయ్యకుండా విను.

కామేశం : అతనికి వచ్చే ఉత్తరాల్లో రోజుకి కనీసం ఒక్కటైనా ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీల నుంచి వచ్చేదిగా ఉంటుంది. ఏవో పెద్దపెద్ద పరిశ్రమలకు డబ్బు అప్పిస్తే ఎవళ్లెవళ్ళు ఎంతెంత వడ్డీ ఇస్తారో - మొదలైన విషయాలన్నీ ఆ ఉత్తరాల్లో ఉంటాయి. ఆ ఉత్తరాలు చూసుకోవడం, వాటికి సమాధానం వ్రాయడం-ఈ పనులకోసం రోజుకు కనీసం ఒక గంటైనా వెచ్చిస్తాడు ప్రకాశం.

ప్రజా : నీకోటివాడేనయ్యా గోపాలం!

గోపాలం : [దీక్షగా వింటున్నవాడు తల పంకించాడు.] ఉండండి, విందాం.

కామేశం : తొందరపడకుండా ఆ సాంతం వినండి ... ... సదరు ప్రకాశం ఓరోజు బజారులో ఒంటరిగా నడుస్తున్నాడు. చాలా గంభీరంగా నడుస్తున్నాడు. ఉండి ఉండి ఒక్కసారిగా జేబులో చెయ్యిపెట్టి నాలుగైదు కాగితాలు తీశాడు. బ్యాంకు చెక్కుల్లా వున్నాయి. కానీ, కాదు. అవి లాటరీ టిక్కెట్లు. డ్రాతేదీ దాటిపోయిన లాటరీ టిక్కెట్లు ఒక్కక్షణం నిరాశగా వాటివైపు చూసి, కసిగా చింపేశాడు.

ప్రజా : ఆం! ఐశ్వర్య మంతా నటనే!


మాధవ : హారి ప్రకాశం! నువ్వూ హాఫ్ కాఫీ బాపతేనా?

ప్రజా : ఆం ఆం! కథ కానియ్యండి.

కామేశం : ఇదిలా ఉండగా - ఐదింటికి నిద్రలేచిన ప్రభావతి ఏడున్నరైనా ఇంకా మొహం కడుక్కోలేదు.

మాధవ : ప్రభావ తెవరు?

ప్రజా : అబ్బబ్బ! కథ సాగనీ చెప్పు



వలసొచ్చినప్పుడు ఆయన చెబుతాడుగా? మధ్యలో అడ్డురాకు. అలా ఆవొస్తే......

మాధవ : గుండె జబ్బొస్తుంది.

ప్రజా : అబ్బ చంపేశావయ్యా! .... మీకెందుకు – మీరు కానివ్వండి. ఆఁ! ప్రభావతి ....

కామేశం : కుట్టిన బట్టలు మతడపెట్టి బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంది. లోపలిగదిలోకి అడుగు పెట్టిందో, లేదో–"అత్తా" అంటూ వచ్చిందో పాప. ప్రభావతి చేతిలోనుంచి గుడ్డలు తీసుకుని "అమ్మ డబ్బులు తరవాతిస్తానంది" అంటూ వెనక్కి తిరిగింది. ప్రభావతి నీరసంగా నిట్టూర్చింది.తొందరతొందరగా నాలుగు మెతుకులు బకతీసుకు తిని చక్కగా ముస్తాబై బయలుదేరింది. బయలుదేరుతూ గుడ్డలూ, దుద్దూలూ, గాజులూ సరిగ్గా మ్యాచ్ అవుతున్నాయాలేదా అని మరోసారి సరిచూసుకుంది. గూట్లో చిల్లర ఒకటికి రెండుసార్లు లెక్క పెట్టుకుని వేనిటీబ్యాగ్‌లో వేసుకుంది.

మాధవ : ఇంతకీ ప్రభావతి ప్రకాశాని కేమవుతుందో అర్థం కాలేదు – రసగుల్లా....

ప్రజా : ఐస్!

కామేశం : అదో చిన్న ట్యుటోరియల్ కాలేజి. అలా అని ఒక సైన్‌బోర్డు ఉంది కాబట్టి కానీ, లేకపోతే దాన్ని ప్రైవేటుబడి అనే సాదా పేరుతో పిలవచ్చు. దాన్ని ఓ రిటైర్డ్ టీచర్ నడుపుతున్నాడు. ఆయన ప్రభావతితో అంటున్నాడు: "నీ ఉద్దేశం ఏమైనా కానీ, జీతం ఇవ్వకుండా నీ చేత పని చేయించుకోవడం నాకు బాధగా ఉందమ్మా! నిజానికి ఈ బళ్ళో పాఠం చెప్పడానికి ఇద్దరవసరం లేదు. నీవేమో తెలిస్తే వినవు" అని. "ఫరవాలేదు మాస్టారూ! ఇలా పని చేస్తున్నట్లు నలుగురికీ తెలిస్తే, మా యింటి చుట్టుప్రక్కల వాళ్ళెవరైనా పిల్లల్ని ప్రైవేటుకి పంపుతారేమోనని నా తాపత్రయం. మీరేం బాధపడొద్దు" ఇది ప్రభావతి సమాధానం

ప్రజా : ఏమిటేమిటీ? ఏమన్నదీ?

కామేశం : కథలో పాత్రే కదా? మనకు హాయిగా పోవడానికి – పోనీ – మనకు పరిచితమైన ఈ వాతావరణమే తీసుకుందాం. ఆ పాత్ర సర్దుగా పనిచేస్తోం దనుకుందాం. ఇంట్లోనే ఉండి ఎవరికైనా అవసరమైనప్పుడు ఏ ఇంజక్షనో పొడిచి నాలుగు డబ్బులు సంపాదించుకోవచ్చు ననుకుంది...... ప్రభావతి ఏదో ఆలోచిస్తూ కూర్చుంది. బయట బూట్ల చప్పుడు వినిపించింది. హడావుడిగా వేనిటీబ్యాగులో నుంచి చెక్‌బుక్ తీసి, పెన్ను పట్టుకుంది ప్రభావతి. ప్రకాశం వచ్చాడు. ఇద్దరూ ఏవేవో కబుర్లు చెప్పుకున్నారు. ప్రకాశం లేచాడు గడియారం చూసుకుంటే, ప్రకాశం అక్కడ అరగంటసేపు కూర్చున్నాడని తెలిసేది. కానీ ఇద్దరూ చూళ్ళేదు. ప్రకాశం లేవగానే చెక్కుబుక్కూ, పెన్నూ బ్యాగ్‌లో పడేసి ఒక్క నిట్టూర్పు విడిచింది ప్రభావతి.

మాధవ : చెక్కుబుక్కు తతంగమేమిటి – కాకా హోటల్లో వాష్ బేసిన్ లాగా?

ప్రజా : నీ తెలివి తెల్లారినట్టే ఉంది. ప్రకాశం, ప్రభావతి – ఇద్దరూ ధనవంతుల్లా నటిస్తున్నారయ్యా?

మాధవ : ఎందుకటా?

కామేశం : పిచ్చి ప్రశ్న. మనిషిదృష్టిలో మధ్యతరగతి జీవితమొక శాపం. దారిద్ర్యం బయటపెట్టలేక, ధనం కూడబెట్టలేక ఊహాల పునాదుల్లో ఆలోచనల గోడలమీద మేడలు కట్టుకుని వాటిల్లో బతకడం వాళ్ళ బలహీనత. నాచుపట్టిన కొండవాగుకు ఎదురు నడవడం వాళ్ళ తత్వం. ఒక్కడుగు ముందుకు వెయ్యాలని ప్రయత్నించి రెండడుగులు వెనక్కి జారడం వాళ్ళ నిత్యజీవిత సత్యం శరవేగంతో జారిపోతూ, ఎప్పుడో పైకి వెళ్ళగలమని తాము భ్రమించి, పైనే ఉన్నామని ఇతరులకు భ్రమకొల్పడం వాళ్ళ వారసత్వం. ఇది మనందరికీ తెలును. స్వచ్ఛంగా ఆలోచించి చూడండి నిజాయితీతో ఆత్మవిమర్శ చేసుకోండి; కల్మషం లేకుండా మనసువిప్పి చెప్పండి. నేనన్నది నిజం కాదూ?

మాధవ : నిజమే. ఉన్న దానితో సంతృప్తి పడక లేనివానికోసం అర్రులు చాచి. నిజం చెప్పుకోవటానికి నామోషీ వేసి అబద్ధాలు, అబద్ధాలమీద అబద్ధాలు చెప్పటం అలవాటు చేసుకున్నాము.

ప్రజా : అంతేకాదు. పేదరికం మనిషిని ఆలోచనల్లో – రాక్షసుడిగా మార్చేస్తుంది. రియల్లీ ఇట్ డజ్. ఆఁ! అభిమానం విడి నిజం చెబుతున్నాను. ఎవణ్ణి చూసినా,వీడిచి కేదన్నా రోగమొచ్చి నా దగ్గరికి రాకూడదా అనిపిస్తుంది బజార్లో చక్కగా నడిచి వెళుతున్నవాణ్ణి చూస్తే, వీడి కేదన్నా యాక్సిడెంట్ కాకూడదా అని కూడా అనిపిస్తుంది, ఒక్కోసారి. జుగుప్సాకరమైన మన సత్యమే. ఒప్పుకుంటాను. కానీ ఇది నిజం. నేను పేదవాడని నలుగురికీ తెలిస్తే అవమానం. అది కప్పిపుచ్చుకోడానికి అదే నాటకాలకు పునాదీ మొదలూ ఉండా? ఐ కన్‌ఫెస్ ఆఁ!

కామేశం : చాలాసేపుగా శిష్యుడు మౌనం వహించి ఉన్నాడు.

గోపాలం : మరే లేదు.... రచయితగా చెప్పాలంటే....

ప్రజా : ఔనులే. రచయితగా కాకపోతే సొంత విషయం చెప్పడానికి నీకేముంటుంది? నీవు సంపన్నుడివి. మాలాగా ఊహాల్లో తేలిపోయే అవసరం నీకు లేదుగదా?

గోపాలం : కానీండి, కథ పూర్తి చేయనిద్దాం, కథానదికి దాము; కట్ట నివ్వం మేము!

కామేశం : ఇంకా కథేముంది? ప్రభావతికీ ప్రకాశానికీ రెండునెలలుగా పరిచయం. ఎట్లా పరిచయమయిందీ అనేవిషయం మనకు ప్రధానంకాదు. ఆ పరిచయం ఇటీవలే ప్రేమగా మారింది దీనికి ముగింపు కావాలి.

మాధవ : ఇద్దరూ ఒకరి నొకరు సమానంగానే మోసగించుకున్నారు కాబట్టి—

కామేశం : అక్కడే పొరబడుతున్నారు ఆ ప్రవర్తన ఒక విచిత్రమైనమానసికరోగం. మొదట ఊహగా ప్రారంభమై. తన ఊహ నిజమైతే బాగుండుననే ఆశకి ముదిరిపోయి ఒక్కోసారి నిజమే అని భ్రమించి దాన్ని ఇతరులకు నిజంగా చిత్రించి చెప్పటం ఈ రోగలక్షణం. కాస్తాకూస్తా హెచ్చుతగ్గులే తప్ప, మధ్యతరగతివాడు ప్రతివాడూ ఈ రోగంతో బాధపడుతున్నవాడే.

ప్రజా : అయితే మీ ఉద్దేశం ప్రకారం అది మోసం కాదంటావు.

కామేశం : వాళ్ళిద్దరికీ సంబంధించినంతమటుకు మమ్మాటికీ కాదు. వాళ్ళలో మనసుంది; అది ఏనాటికీ చచ్చిపోదు. మనసు చావకుండా మోసం చెయ్యలే దెవడూ— శిష్యుడేమంటాడో!

గోపాలం : తమ ప్రేమ పెళ్ళిగా మారటానికి తన బీదతనం అడ్డొస్తుందేమోననే సంకోచం ఇద్దరికీ ఉంటుందిగా? ఎవరో ఒకరు రెండవవాళ్ళకు నిజం చెప్పాలి.

మాధవ : వెంటనే అవతలివాళ్ళుకూడానిజం చెప్పేస్తారు,

కామేశం: మొదట ఎవరు? అనేది ప్రశ్న.

ప్రజా : మగవాడికి గుండె దిటవు కాస్త ఎక్కువ కాబట్టి, పెళ్ళి విఫలమైనా అతడికి



అమ్మ ఏదీ? ఫోటో — ఎమ్. ఎస్. ఆర్. పాండి

సంఘం దృష్టిలో వచ్చే నష్టం లేదు కాబట్టి ప్రకాశమే ముందు చెప్పటం ధర్మం.

గోపాలం : ఏం సంఘం దృష్టిలో - పెళ్ళితో స్త్రీకి భర్త హోదాయేకదా, సంక్రమిస్తోంది. పాతహోదా గొప్పదైనా, తక్కువదైనా నిలవటం లేదుగదా? అందువల్ల ప్రభావతే ఎందుకు ముందు చెప్పకూడదు?

కామేశం : గోపాలం! ఇది కథ అనే విషయం మర్చిపోతున్నావు. సొంత విషయమైనట్లు అంత తీవ్రంగా మాట్లాడతావేం?

మాధవ : ఇదంతా ఎందుకొచ్చింది? మీ అభిప్రాయమేమిటో చెప్పకూడదూ, కథంతా విన్నట్లు అదీ వింటాంగా?

కామేశం : తప్పకుండా చెబుతాను. ఈ కథకు ముగింపు నిజమైన జీవితంలో ఇవాళ పొద్దునే చూసొస్తున్నాను.

ముగ్గురూ : అదేమిటి?

కామేశం : సరిగ్గా అదే నేను. ఆ అమ్మాయి కొంత కాలంగా ఈ విషయం గురించి పదేపదే ఆలోచిస్తోంది. అతడు తన వంతుడు తను లేదని తెలిస్తే చేసుకోకపోవచ్చు. కానీ. ఇంకా నిజాన్ని దాచిపెట్టడం ఆత్మవంచన, పరవంచన అవుతుంది, అదీగాక ఇవాళ కాకపోతే రేపైనా, తనవల్ల కాకపోతే ఇతరులవల్లనైనా విషయం బయటపడక మానదు. అప్పుడు తన స్థితి ఏమవుతుంది? అందువల్ల ఇప్పుడే తనంతట తనే చెప్పటం మంచిదేమో; ఈ మానసిక సంఘర్షణ ఆమెకు దుర్భరమయింది.

గోపాలం : ఆమె అంత మథనపడవలసిన అవసరం నాకేం కనిపించటంలేదు అటా సతమత మవుతున్నదీ అంటే ప్రేమ సంకుచితపు హద్దులకు అతీతమైనదని, అతి పవిత్రమైనదనీ ఆమె గ్రహించలేదన్నమాట

కామేశం : కాదు. గ్రహించింది ప్రేమ చాలా పవిత్రమైనదని గ్రహించింది. అగ్నిలాగా పవిత్రమైనదని గ్రహించింది. అందుకే ఆ ప్రేమను అగ్నికే అర్పించటానికి ప్రయత్నించింది.

ముగ్గురూ : అంటే?

కామేశం : ఆత్మహత్యా ప్రయత్నం.

ముగ్గురూ : చచ్చిపోయిందా?

కామేశం : లేదు గానీ, చాలా ప్రమాద స్థితిలో ఉంది.

గోపాలం : ఇదెక్కడ జరిగింది?

కామేశం : ఈ వూళ్ళోనే. రైలు పేట, రామాలయం పక్కింట్లో.

గోపాలం : ఎవరామె?

కామేశం : నీ మాలతి.

ముగ్గురూ : ఆఁ!

గోపాలం : మాలతి! [పిచ్చిగా అరుస్తూ బైటికెళ్ళాడు.

[గేటు విసురుగా చప్పుడయింది.]

ప్రజా : అయితే మనవాళ్ళిద్దరూ....

మాధవ : కూడా మనలాంటి వాళ్ళే

ప్రజా : కానీ. వాళ్ళవటన ప్రాణాంతకమయింది.

మాధవ : రెండు మంచి మనసులు విడిపోతున్నాయి.

ప్రజా : చక్కటి ప్రేమకథ విషాదాంతమవుతోంది.

కామేశం ఏం గాభరాలేదు. అది సుఖాంతమే అవుతుంది.

ఇద్దరూ : అదెట్లా?

కామేశం : నేను చెప్పింతి అబద్ధం కాబట్టి జరకూడనిది జరగలేదు కాబట్టి,

ప్రజా : ఏమిటి?

కామేశం : ఔను. మాలతి కులాసాగానే ఉంది. పైపెచ్చు గోపాలంకోసం ఎదురు చూస్తూ కూడా ఉంటుంది.

ప్రజా: మీరేమిటో గజిబిజి చేస్తున్నారు. మాకేం అర్థం కావడంలేదు.

కామేశం : ప్రశాంతంగా వింటే అదే అర్థమవుతుంది. గోపాలం గురించి నిజం తెలుసుకుని, తెలియజెప్పివాళ్ళను కలపటానికే నే నిక్కడి కొచ్చాను.

ఇద్దరూ ఆఁ!

కామేశం : మాలతి స్వయానా నా మేనకోడలు.

మాధవ : అబ్బ! ఈ ముగింపు పెదగన్నంలో చక్కెరకేళీ నేనుకున్నట్లున్నదండీ

ప్రజా : అరు! ఎక్కువగా ఆనందపడితే గుండె ఆగిపోతుంది తెలుసా? ఇట్ మస్ట్ బి లిమిటెడ్. ఆఁ!

(తెర)